నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఫిబ్రవరి 21, 2025 | www.navatelangana.com

మానవ అక్రమ రవాణా చేస్తే నేరం



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ శిక్షింపదగిన నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు.గురువారం ఆమె తన ఛాంబర్ లో మానవ అక్రమ రవాణా,వెట్టి చాకిరి వారు ముద్రించిన పోస్టర్ ను విడుదల చేశారు.1976 లో రూపొందించిన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం ప్రకారం వెట్టి చాకిరీ నిషేధమని తెలిపారు.పురుషులు,మహిళలు,పిల్లలు మానవ అక్రమ రవాణా చేస్తే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 143(2 నుండి 6),అనైతిక ట్రాఫిక్ నివారణ చట్టం సెక్షన్ 3,4,5,6,7,9 ప్రకారం శిక్షార్హం అని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరికీ ఈ చట్టాలపై అవగాహన కలిగించాలన్నారు.కార్యక్రమంలో అర్బన్ మండల డిటి.కేసిరెడ్డి దేవేందర్, స్వచ్ఛంద సంస్థ కో.ఆర్డినేటర్ దాసరి రాములు తదితరులు పాల్గొన్నారు

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

- ఎంపీడీవో జయరాం నాయక్ ఎంఈఓ నాగ్య నాయక్



నవతెలంగాణ- నవాబ్ పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు పకడ్బందీగా అమలు చేయాలని ఎంఈఓ నాగ్య నాయక్, ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇండ్లను స్థలాలను మరోసారి పరిశీలించిన తర్వాత లబ్ది దారులను గుర్తించి ఎంపిక చేస్తామని తెలిపారు. గురువారం మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఇండ్ల స్థలాలను ఎంఈఓ నాగ్య నాయక్,కొళ్ళగుట్ట తాండా లో ఎంపీడీవో జయరాం నాయక్ మరోసారి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోయే సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు సహకరించాలని కోరారు..కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ నాయకులు మైనోద్దీన్, నారాయణ రెడ్డి ,బక్క బాలయ్య, మల్లేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పది విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-నవాబ్‌పేట



మండల కేంద్రంలోని నవాబు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్బాగాంధీ ఉన్నత పాఠశాల గీతాంజలి ఉన్నత పాఠశాల సూర్య తేజ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పది తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కు లను ఇప్పటూరు గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు రామకృష్ణ టీమ్ లీడర్ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిహెచ్ఎం రామకృష్ణ మాట్లాడుతూ పదో తరగతిలో ప్రతి సబ్జెక్టుకు 20 మార్కులు ఇంటర్నల్ మార్కులు ఉంటాయని, మిగతా 80 మార్కులు సబ్జెక్టులో తమ రాత పరీక్ష ప్రతిభను బట్టి ఉంటాయన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం స్కూల్ అసిస్టెంట్లు శ్రీధర్, హేమంత్‌కుమార్,రవీందర్,మంజులత, కేఅనురాధ, లక్ష్మణ్ సాయి ఉన్నారు.

డ్రగ్స్ మత్తుతో మీ కుటుంబం నరకమే: డీఎస్పీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

డ్రగ్స్ మత్తుతో స్వర్గపు అంచుల దగ్గర యువత ఉంటుంటే మీ కుటుంబం నరకపు అంచుల దగ్గరికి పోతుందని డీఎస్పీ రమణారెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అటానమస్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో ఎన్ఎస్ఎస్, ఎస్సీ, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో యువతలో డ్రగ్స్ దుర్వినియోగ నివారణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ. రమణారెడ్డి మాట్లాడుతూ ఈమధ్య కాలంలో కొంతమంది యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారన్నారు.ఒకసారి మత్తు పదార్థాల కు బానిస అయితే మానేయడం చాలా కష్టం అని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు తమ పిల్లలకు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయరాదని క్లబ్బులు, పబ్బులే డ్రగ్స్‌కు ఆవాసాలని పిల్లల ప్రవర్తనను గమనించాలని సూచించారు.కళాశాలలో డ్రగ్స్ పై ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా చేయవచ్చని తెలిపారు. ఎక్సైజ్ సి.ఐ. వీరారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల అంధాకారమవుతుందని రోజు రోజుకి యువత సమాజ అభివృద్ధి కోసం పయనించాల్సి ఉండగా చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని మత్తుపదార్థాలు, ఇతరత్రా డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలా కాకుండా ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల రహిత సమాజానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ రబియా సుల్తానా మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు ఉన్న యువకులు డ్రగ్స్ బారినపడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. కొంతమంది సంపాదనే లక్ష్యంగా యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టి సారించి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ ఈ సందర్భంగా విద్యార్థినులతో డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉపయోగపడే యువత చెడు వైపు పయనిస్తే సమాజం అభివృద్ధి చెందకపోవడమే కాకుండా వారి కుటుంబాలు సైతం చిన్నాభిన్నం అవుతాయని విద్యార్థులు, యువకులు ఈ విషయాన్ని గమనించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించే పోస్టర్లను ప్రదర్శిస్తూ, కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి. శ్రీనివాసులు, నెహ్రూ యువ కేంద్రం అధికారి. కోటా నాయక్, వైస్ ప్రిన్సిపాల్స్. పద్మ అనురాధ, అమీనాముంతాజ్ జహాన్,మాదక ద్రవ్య నిరోధక కమిటీ కోఆర్డినేటర్. మధుసూదన్ శర్మ, కమిటీ సభ్యులు డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్, వెంకటరమణమూర్తి, శ్రీ వాణి, శ్రీనివాసులు, మల్లేష్,మైక్రో బయాలజీ విభాగధిపతి. డాక్టర్. జె. శ్రీదేవి పాల్గొన్నారు.

ఎరక్కపోయి ఇరుక్కుపోయిన శునకం తల

నవతెలంగాణ -నవాబ్ పేట



మండల కేంద్రంలో శునకం ప్లాస్టిక్ బాటిల్‌లో ఏదో ఉందని తలను దూర్చింది తిరిగి తల రాదని ఎరక్కపోయి అందులో శునకం తల అందులోనే ఇరికిపోయి నానా రకములు ఇబ్బందులు పడుతుంది. కుక్క పడుతున్న ఇబ్బం దులను చూసి ఎవరో కుక్క మూతి వరకు ఆ ప్లాస్టిక్ బాటిల్ ను కట్ చేసి ఉంచారు.శునకానికి కాస్త ఊరట లభించింది.గురువారం కుక్క పడుతున్న ఇబ్బందులను నవతెలంగాణ ప్రతినిధి గమనించి తన కెమెరాలో క్లిక్ మనిపించాడు.

ఎల్ఐసీ ఆఫీస్ ముందు సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎల్ఐసీలో క్లాస్-3,క్లాస్ 4 ఉద్యోగాల నియామకాల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి ఆఫీస్ ముందు గంట పాటు సమ్మె చేసినట్లు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ఐసీలో క్లాస్ 3 క్లాస్ 4 ఉద్యోగాలు చేపట్టడం లేదన్నారు.ఈ సంస్థలో గడిచిన ఏడు సంవత్సరాల కాలంలో 15 వేలకు పైగా ఉద్యోగులు పదవి విరమణ పొందారని ఉన్నవారిపై భారం పడుతుందని తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నియామకాలు చేపట్టాలని లేని ఎడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఉద్యోగులు, కార్మికులు ,కస్టమర్స్ పక్షాన పోరాడుతున్న సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్ణకర్ గౌడ్, సాయిబాబా ,ఆనంద్ అనిల్ కుమార్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు లేవు.....నిధులు రావు

- ఎడాది దాటిన అధికారుల పాలన
- 15 ప్రణాళిక సంఘం నిధులు లేవు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నామమాత్రమే
- అప్పులతో నెట్టుకొస్తున్న కార్యదర్శులు
- ఎన్నికల నిర్వహణపై ఇప్పటికి రాని స్పష్టత



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామాలే దేశ అభివృద్ధిలో పట్టుకొమ్మలు అన్న సామెత పాలకులు బూట్లు పడుతున్నారు. పార్లమెంట్ అసెంబ్లీకి క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తూ అధికార అని అనుభవిస్తున్న ప్రభుత్వ పెద్దలు స్థానిక సంస్థల ఎన్నికలు వివిధ సంఘాల అభివృద్ధి మండల పదవీకాలం ముగిసిన తిరిగి ఎన్నికలు నిర్వహించడానికి శతకోటి దరిద్రానికి అనంత కోటి ఆటంకాలు అన్న మాదిరిగా స్థానిక ఎన్నికలను నిర్వహించడం లేదు. మహబూబ్ నగర్ జిల్లాలో 441 గ్రామ పంచాయితలు ఉన్నాయి. జిల్లా పరిషత్ ,మండల పరిషత్, గ్రామపంచాయతీ పాలకమండల పదవీకాలం ముగిసి ఏడాది దాటిపోయింది. మన రాజ్యాంగం రాసుకున్న మార్గదర్శకాలు ప్రకారం పాలకవర్గాలు ఉంటేనే కేంద్ర ఆర్థిక రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి స్థానిక సంస్థల అభివృద్ధి కోసం నిధులు విడుదల అవుతాయి. ఫలితంగా గ్రామాలలో అభివృద్ధికి నిధులు లేక రోజువారీ చేసే పనులు కూడా ఆగిపోయి పాలన అస్తవ్యవస్థగా తయారయింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పనిచేసే సిబ్బందికి వేతనాలను విడుదల చేస్తూ చేతులు దులుపుకుంటున్న తప్ప గ్రామాల అభివృద్ధి పై శ్రద్ధ లేదని రాజకీయ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు రోడ్లు ఊడ్చడం, డ్రైనేజీలలో కుడికతీత చేయడం, వీధిలైట్ల నిర్వహణ కూడా కొన్ని గ్రామాల్లో ఆగిపోయినాయి.

గ్రామాల వైపు చూడని ప్రత్యేక అధికారులు.....

స్థానిక సంస్థల పదవీకాలం ముగిసిన వెంటనే గత ఫిబ్రవరి మాసంలో జిల్లా, మండల, గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. వారు సొంత శాఖలో బిజీగా ఉండడం ప్రత్యేక అధికారులకు భారంగా మారడంతో వారు గ్రామాలకు ప్రజలకు అందుబాటులోకి రావడం లేదని చర్చ జరుగుతుంది. ప్రత్యేక అధికారుల గ్రామాలకు రాక ఆర్థిక సంఘాల నుండి నిధులు లేక గ్రామాల పాలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే మాదిరిగా తయారయింది.

చిన్న చిన్న పనులు కూడా కార్యదర్శుల పై భారం..

గ్రామాలలో ప్రతిరోజు చేసే పనులైన రోడ్ల ఊర్చడం డ్రైనేజీలు ఉడికతీత చెత్త సేకరణ పార్కుల నిర్వహణ వీధిలైట్ల వెయ్యడం చిన్న చిన్న మరమ్మత్తులకు కూడా డబ్బులు కార్యదర్శి అప్పులు చేస్తూ నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఎంపీ నిధుల కోసం నెలల తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొన్నది. వచ్చే వేసవి కాలంలో త్రాగునీరు సమస్య తీర్చేందుకు నిధుల కొరత పెద్ద పెద్ద సమస్యగా తయారయ్యే ప్రమాదం ఉందని చర్చ జరుగుతున్నది. ఇప్పటికే జిల్లా, మండల, గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేవు. ఇటీవలే మున్సిపాలిటీల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడంలో రకరకాల కారణాలతో వాయిదా వేస్తూ ప్రకటనలతో కాలక్షేపనం చేస్తూ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేకపోతున్నది.అసమర్థ పాలన వలె సకాలంలో ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.

పంచాయితీగా పాలకవర్గాల కాలం గడువు ఎడాది దాటింది. స్థానిక ఎన్నికల నిర్వహణపై ఇప్పటికి స్పష్టత కాలేదు. పలు కారణాలతో వాయిదా పడుతుండడంతో స్థానిక సంస్థల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకుండా పోతున్నాయి. ప్రజా ప్రతిని ధులు పర్యవేక్షణ లేకపోవడం ప్రత్యేక అధికారులు గ్రామాలకు రాకపోవడంతో పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్లు ,డ్రైనేజీలలో పూడిక తీత, పార్కుల నిర్వహణ అస్తవ్యవస్థంగా తయారయింది. పాలకమండలిగుంటని ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని మార్గదర్శకంగా ఉండడంతో ఏడాదికాలంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. సిబ్బంది లేఖనాల కోసం మాత్రమే నిధులు విడుదల విడుదల అవుతుండడంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రతిరోజు జరిగే పనులు జరగడం లేదు. చిన్న చిన్న పనులను గ్రామ గ్రామ కార్యదర్శిలు అప్పులు చేస్తూ నెట్టుకొస్తున్న గ్రామపంచాయతీలో కనిపిస్తున్నది.



పోలేపల్లిలోని నిమ్స్ యూనివర్శిటీ విద్యార్థులకు అస్వస్థత





నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని నిమ్స్ యూనివర్సిటీ కాలేజ్ విద్యార్థులకు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ యూనివర్సిటీ కాలేజ్ విద్యార్థుల విద్యార్థులు కాలేజీలోని ఆహారం తిని అస్వస్థత గురయ్యారా లేక వారు ఔటింగ్ వెళ్లిన సమయంలో తిన్న ఆహారం వల్ల అస్వస్థతకు గురయ్యారా అనేది స్పష్టత లేదు. మొత్తానికి పది నుంచి 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారుని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు కాలేజీలోనే ట్రీట్మెంట్ చేశారు. విషయం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కి తెలియడంతో హుటాహుటిన కాలేజీకి వెళ్లి పరిశీలించారు. కాలేజీ యజమాన్యం డాక్టర్లను కాలేజీకి రప్పించి అక్కడే వైద్యం చేయించడంతో వారిపైన ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. వెంటనే విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తలించారు.

ప్రతి పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రతి పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గం లోని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలల్లో మరమ్మతులు చేయడం , రంగులు వేయడం, విద్యుత్ సౌకర్యం కల్పించడం, శౌచాలయాల నిర్మాణం చేపట్టిన వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చిన కోటి ముప్పై లక్షల రూపాయల చెక్కులను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ లకు గురువారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి విడుతలో చాలా పాఠశాలల్లో మరమ్మతులు చేసుకోవడం విద్యుత్ సౌకర్యం కల్పించుకోవడం, రంగులు వేయించడం, శౌచాలయాలను నిర్మించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పాఠశాలలు సందర్శించినప్పుడు పాఠశాల లో ఉన్న అనేక సమస్యలు తన దృష్టికి వస్తున్నాయన్నారు. అత్యవసరమైన వాటిని.అత్యవసరమైన వాటికి విద్యా నిధి నుంచి, ఎస్డీఎఫ్ నిధులను ఉపయోగించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ చాలా పాఠశాలల్లో చదివే విద్యార్థులు నేలపైనే కూర్చుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు టంకర మరియు కొత్తపేట పాఠశాల లో ఆవిషయం తెలిసిన వెంటనే అక్కడ విద్యార్థులకు డబుల్ డెస్క్ బేంచీలు అందించామని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వ పాఠశాలల ఆస్తులు రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు ఆయన సూచించారు. త్వరలో ప్రతి పాఠశాలలో సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసుకుందామని చెప్పారు.కార్యక్రమంలో మల్లు నర్సింహ్మారెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , శ్రీనివాస్ యాదవ్, మాధవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య , తులసి రామ్ నాయక్, సిరిగిరి మురళీధర్, అనుప అంజనేయులు, ప్రతాప్ రెడ్డి, గోపాల్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వమంటనే రైతు ప్రభుత్వం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- హన్వాడ



కాంగ్రెస్ ప్రభుత్వం అంటనే రైతు ప్రభుత్వం అని ప్రజలకు అవసరం అయిన పనులు చేయడని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని ఇబ్రహీంబాద్ గ్రామం లో 2కోట్ల 92లక్షల తో 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు ఏనామిది తండాలో 33/11కేవీ ఉపకేంద్రానికి 2.88లక్షలతో నూత నంగా ఏర్పాటు చేయనున్న ఉప కేంద్రానికి ఆయన ముఖ్య అతిథులుగా వచ్చి శంకుస్థాపన చేశారు అనంతరం ఏర్పాటు చెసిన ఆయా సభలలో మాట్లాడారు గత ప్రభుత్వం పది ఏళ్ల కాలం లో 2 విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటు చేసారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆరు సబస్టేషన్ లు మంజూరు చేసు కున్నామని అందులో రెండు హన్వాడ మండలానికి కేటాయిచమని అన్నారు విద్యుత్ దృష్టిలో ఉంచుకొని ఓవర్ లోడ్ సమస్యలు అదిగమించి ఇంటి అవసరాలకు వ్యవసాయ అవసరాలకు తగినంత విద్యుత్ అందిం చేందుకు ప్రభుత్వం కృతనిచ్యేంతో ఉందన్నారు. శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారానికి 132 కెవి సబ్స్టేషన్ గొండ్యాల గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు 99 శాతం జీరో బిల్లులు గృహ జ్యోతి పథకం ద్వారా హన్వాడ మండలంలో వస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ రైతు భరోసా 500 రూపాయలకే సిలిండర్లు అందిస్తు న్నామన్నారు. రానున్న నాలుగు సంవత్సరాలలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు. త్వరలో ఇబ్రహీంబాదులో ఇందిరా మహిళలకు ముగ్గులు వేయడం జరుగుతుందన్నారు. ఇబ్రహీంబాద్ బుద్దారం టంకర హన్వాడ సల్లోనిపల్లి కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ అందిచడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష లలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మను బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి బుద్దారం సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, టంకర కృష్ణయ్య స్వరూప రెడ్డి జోగు వాసు లక్ష్మణ్ వెంకటయ్య ,సురేందర్ రెడ్డి చిన్నయ్య ,కేశవులు, విద్యుత్ సిబ్బంది తహసీల్దార్ కిష్ట నాయక్, ఎంపీడీవో యశోదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పరిహారం పెరుగుతుంది.. మీకు న్యాయం జరుగుతుంది..

- పార్టీకన్నా, పదవికన్నా మీకు న్యాయం చేయడమే నాకు ముఖ్యం
- పరిహారం పెంచకుంటే సొంత పార్టీతోనే కొట్లాడుతా
- మీకు అన్యాయం జరిగితే మీతోపాటు ధర్నా చేస్తా
- ఉదండాపూర్ గ్రామస్తులకు అనిరుధ్ రెడ్డి హామీ

నవతెలంగాణ జడ్చర్ల

పరిహారం పెరుగుతుంది.. మీకు న్యాయం జరుగుతుందని ఉదండాపూర్ లో జరిగేది సర్వే కాదు రీసర్వే అని స్పష్టీకరణ 'నాకు పార్టీ కన్నా, నా ఎమ్మెల్యే పదవి కన్నా మీకు న్యాయం చేయడమే ముఖ్యం.. మీకు న్యాయం జరగకపోతే మీతో పాటుగా నేను కూడా ధర్నాలో కూర్చుంటానని' జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఉదండాపూర్ ముంపు బాధిత రైతులకు స్పష్టం చేసారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే మొత్తాలను ఖచ్చితంగా పెంచేలా చూస్తానని, అవార్డు పాసైన ఆరు నెలల లోపుగా నిర్వాసితులందరికీ పరిహారం మొత్తాలు అందేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఉదండాపూర్ ముంపు గ్రామస్తులతో గురువారం సమావేశమైన అనిరుధ్ రెడ్డి నిర్వాసితులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తాను ఎమ్మెల్యేగా నెగ్గిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో ఉదండాపూర్ గురించే మాట్లాడానని, ఎన్నికలకు ముందు కూడా ఉదండాపూర్ సమస్యలపై పాదయాత్ర చేసానని అనిరుధ్ రెడ్డి గ్రామస్తులకు గుర్తు చేసారు. ముంపు బాధితులకు ఇచ్చే పరిహారం మొత్తాన్ని పెంచాలని గ్రామస్తులు ఎవరూ అడగకున్నా వారి పరిస్థితి గురించి తెలిసి తానే పరిహారాన్ని రూ.25 లక్షలకు పెంచాలని కోరానని చెప్పారు. అలాగే కుటుంబాలకు పరిమారం ఇవ్వడంలో సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అని వేరు చేసి పరిహారాన్ని తక్కువగా ఇవ్వటాన్ని కూడా తాను ప్రశ్నించానన్నారు. ఈ విషయంలో తాను కేవలం నోటి మాటలు మాట్లాడటం లేదని, జిల్లా కలెక్టర్ తో సహా అధికారులందరికీ లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసానని చెప్పారు. తాను అధికారులకు రాసిన లేఖలను ఈ సందర్భంగా ఉదండాపూర్ గ్రామస్తులకు చూపించారు. ఉదండాపూర్ లో ఇదివరకే సర్వే జరిగిందని, ఇప్పుడు జరగబోయేది రీ సర్వే అని, ఇది మూడు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. సర్వేకు, రీసర్వే కు తేడా గుర్తించాలన్నారు. ఉదండాపూర్ గ్రామస్తులు అడిగిన కారణంగానే ఈ రీసర్వే జరుగుతోందన్నారు. ఇది వరకు జరిగిన సర్వేలో అన్యాయం జరిగిందని ఎవరు భావిస్తారో వారి ఇళ్లను మళ్లీ కొలుస్తారని, మిగిలిన వాటి జోలికి వెళ్లడం ఉండదని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఒకసారి కొలిచిన చోట మరోసారి కొలిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. తాండాలలో సర్వే పూర్తయి వారికి అవార్డు కూడా పాసైయిందని, అందుకే వారికి సంబంధించిన పరిహారం మొత్తాలు వారి ఖాతాల్లోకి వచ్చాయని ఉదండాపూర్ లో కూడా రీసర్వే పూర్తయి,అవార్డు పాసైతే ఆరు నెలల్లోపు అందరికీ పరిహారం మొత్తాలు వారి ఖాతాల్లోకి వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు కొనసాగుతాయని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే గ్రామాన్ని ఇళ్లను తరలించకుండా నీళ్లు వదులుతారా? అని గ్రామస్తులను ప్రశ్నించారు. 'మీకు మంచి చేస్తేనే కదా నాకు కూడా మంచి జరుగుతుందని' పేర్కొన్నారు. గ్రామస్తులకు ఇచ్చే పరిహారం మొత్తాన్ని ఖచ్చితంగా పెంచేలా చూస్తామని హామీ ఇచ్చారు. తాము అడిగిన ప్రకారంగా పరిహారం మొత్తాలను పెంచి ఇవ్వడానికి అదనంగా రూ.170 కోట్లు అవసరమౌతాయని అంచనా వేసారని తెలిపారు.తాను ఎప్పుడూ ఉదండాపూర్ గ్రామస్తుల పక్షాన్నే ఉంటానని పునరుద్ఘాటించారు. పరిహారం ఖచ్చితంగా పెరుగుతుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శుక్రవారం | ఫిబ్రవరి 21. 2025 | www.navatelangana.com

రైతుల ఖాతాలో వరి పంట బోనస్ జమ చేయాలి.

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి



నవతెలంగాణ - వీపనగండ్ల

వరిపంట బోనస్ రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సిపిఎం గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వరి పంటకు బోనస్ ఎకరాకు 500 రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు ఇప్పటికే కొనుగోలు చేసిన ప్రారంభంలో మాత్రమే 10 శాతం రైతులకు ఓరి బోనస్ డబ్బులు ఇవ్వడం జరిగిందని 90 శాతం రైతులకు బోనస్ డబ్బులు రాలేదని దీంతో రైతులు ఆందోళన గురవుతూ అన్నారు. రైతు రుణమాఫీ కూడా 45 శాతం మంది రైతులకు ఇప్పటికీ మాఫీ కాలేదని అన్నారు రైతు భరోసా ఎకరాల వరకు వేశామని చెప్తున్నారు కానీ ఇప్పటికి 30శాతం రైతులకు మూడు ఎకరాల్లో ఉన్న రైతులకు అందలేదన్నారు తక్షణమే బోనస్, రైతు భరోసా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి జూరాల ప్రాజెక్టుకు సాగు తాగునీరు చేయించుకొని చిన్నంబావి మండల చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య సిపిఎం మండల నాయకులు వి కృష్ణయ్య బాల గౌడ్ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పథకంపై సమావేశం



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపాద మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల సంఖ్య పెంచాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ కార్మికులను గుర్తించి పనులను గుర్తించి వాటికి వారికి పని కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఎపిఎం మాట్లాడుతూ.. త్వరలో చెట్లు పెంచే కార్యక్రమం ప్రారంభం అవుతుందని ప్రతి గ్రామపంచాయతీలో చెట్లు పెంచి నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కోళ్ల ఫారం లో 420 కోళ్లు మృతి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో గురువారం రైతు దామోదర్ కోళ్ల ఫారంలో ఆకస్మికంగా 400కు పైగా కోలు మృతి చెందినట్లు రైతు తెలిపారు. ఇటీ కోళ్ల మృతి పై ఆత్మకూరు పశువైద్యులు కు తెలుపగా వెంబడి కోళ్ల ఫారం సందర్శించి కోళ్ల యొక్క శాంపుల్ తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పశువైద్యులు మాట్లాడుతూ సేకరించడం జరిగిందని, ల్యాబ్ కు పంపియడం జరిగిందని వాటి నివేదికలు వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలియజేస్తామని డాక్టర్ రాజేష్ తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో కోళ్లు చనిపోవడంపై రైతు ఆవేదన వ్యక్తపరిచారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - పాన్‌గల్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏం బాలయ్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశం ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి ఎం బాలయ్య నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు రుణమాఫీ రైతు భరోసా అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకున్నది అన్నారు.అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వడంలో కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు.నిరంతర ప్రక్రియ అంటూ ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. గ్రామాలలో ఉన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించకుండా సమస్యలు పరిష్కరించకుండా చేస్తుందన్నారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించ డంలో నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ హామీల అమలు కోసం భవిష్యత్తులో చేపట్టే ఆందోళన పోరాటాల్లో కార్య కర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎం వెంకటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

శ్రీశైలం తరలిన శివ స్వాములు

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని శివాలయంలో గ్రామానికి చెందిన పలువురు శివ మాలలు ధరించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులతో శ్రీశైలం కు పాదయాత్రగా తరలి వెళ్లారు.



కారు ఢీకొని మహిళా మృతి

నవతెలంగాణ - పెబ్బేరు

రోడ్డు దాటుతున్న మహిళను కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పెబ్బేరు మండలం రంగాపురం 44వ జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటు చసుకుంది. రంగాపురం గ్రామానికి చెందిన బాపనపల్లి తిరుపతమ్మ 50 సంవత్సరాలు భర్త బాల వెంకటయ్య బుధవారం పుల్గరజెర్ల గ్రామంలో వారి బంధువులు శివ మాల వేయడంతో ఇరుముడి కార్యక్రమానికి వెళ్లి గురువారం రాత్రి ఏడు గంటల సమయంలో రంగాపురం గ్రామంలో బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ఎర్రవల్లి నుంచి వస్తున్న స్కార్పియో వాహనం TG 08 6813 అతివేగంగా వచ్చి ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.



ప్రభుత్వాస్పత్రిలోనే మెరుగైన వైద్య సేవలు

మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరైన 1 08 అంబులెన్స్ ను మంత్రి జూపల్లి కృష కృష్ణారావు జెండా ఊపి ప్రారంభం చేశారు .అదేవిధంగా 25 లక్షలతో గ్రామంలో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు, కస్తూర్బా పాఠశాలలో మౌలిక వసతుల కోసం 15 లక్షలు మంజూరైనా అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగు తుందని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆస్పత్రిలో, కస్తూర్బా పాఠశాల నెలకొన్న సమస్యలను మంత్రి డాక్టర్లను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసు కున్నారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను మంత్రికి వివరించారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో నిధులు కేటాయిస్తానని పోస్టుల భర్తీ కోసం కృషి చేస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో శ్రీనివాసరావు డాక్టర్లు రాజశేఖర్, ప్రియాంక, వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి మాజీ ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి మండల నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్ గోపాల్ నాయక్, ఎస్ రవీందర్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, నక్క విష్ణు, బత్తుల యాదయ్య ఎస్ వెంకట స్వామి నరేందర్ రెడ్డి, కావలి మహేష్,తదితరులు ఉన్నారు.

బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

- బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రభుత్వ నిధులను కాజేసిన వనపర్తి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచల యుగంధర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లకు ఆధారాలతో ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ. బీసీ కార్పొరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయల ను డ్రైవర్, అటెండర్ పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి కార్పొరేషన్ లో జమ అయిన నిధులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బీసీలకు ఇవ్వాలని, ఏదైనా ఖర్చు చేయాలంటే తప్పనిసరిగా కమిషనర్ అనుమతి ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా అవి తన సొంత వాడుకున్నారని ఆయన అన్నారు. అతనిపై అనేక ఆరోపణలు వచ్చిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వచ్చారని, దీంతో అధికారి ఆగడాలు మరి ఎక్కువ అని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేశాడని ఎసీబీ అధికారులు కేసు నమోదు చేశారని ఈ కేసు పెండింగ్లో ఉండగా వనపర్తి జిల్లాకు అసిస్టెంట్ జిల్లా అధికారిగా బదిలీ చేయడమే కాకుండా ఇన్చార్జి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా మరియు ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జి జిల్లా అధికారిగా నియమించడం జరిగిందన్నారు. డబ్బులు తీసుకొని ఐదుగురికి అవుట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని ఆయనపై ఆరోపణలు ఉన్నాయన్నారు.ఈ ఐదుగురి ఉద్యోగులను తన సొంత అవసరాలకు ఉపయోగించుకోవడమే కాక ఒకరి బదులు మరొకరిని డ్యూటీ చేస్తున్నాడని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ బిల్లులో ప్రతి విద్యార్థి నుంచి ప్రతినెల 50 రూపాయలు ఇవ్వాలని హాస్టల్ వార్డెన్ ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ విషయం నా దృష్టికి వచ్చిందన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వి వి గౌడ్, ఆర్టిఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, దేవర శివ, చెలిమిళ్ళ రామన్ గౌడ్, కిరణ్, వెంకట్ రాములు తదితరులు ఉన్నారు..



నేర నియంత్రణకు కృషి చేయాలి : ఎస్పీ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ భవనంలో గురువారం జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్ఐలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెల వారి నెర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పెండింగ్ లో ఉన్న కేసుల గురించి తెలుసుకొని క్షేత్రస్థాయిలో వాటికి ఎదురవుతున్న సమస్యలను కుల కుశంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ. న్యాయం వైపు పని చేస్తూ బాధి తులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం గౌరవం పెంపొందించేలా పనిచేయాలని ఆయన అన్నారు. డీఎస్పీలు ,సిఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్లను సందర్శిం చాలని వాటి పనితీరును పరిశీలించాలని వాటి పరిస్థితిలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని వాటి ప్రకారం నేర నియం త్రణకు కృషి చేయాలని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో 24 గంటలు పెట్రోలింగ్ ఉండా లని, రోజువారీగా పెట్రోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని ఆయన సూచి ంచారు. నేరస్తులను పట్టుకోవడంలో నేర పరిశోధన లో సాంకేతిక ఆధారాలను, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకో వాలన్నారు. వారు మళ్లీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులకు, సిబ్బందికి సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, మహిళ సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.షీ టీం బృందాలను మరింత బలోపేతం చేయాలని, గంజాయి సరఫరా విని యోగం మీద ఉక్కు పాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని ఆయన సూచిం చారు. ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు ఈ నేర సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళల సమస్యలు పరిష్కరించాలి: ఐద్వా



నవతెలంగాణ - వీపనగండ్ల

మహిళా సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో భారత ప్రజాతంత్ మహిళా సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో పాలక పంపుతాను వైఫల్యం చెందే అన్నారు. మహిళలపై దాడుల అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు మహిళా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఆందోళన పోరాటాల్లో మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు శాంతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు .

నవతెలంగాణ- నవాబ్‌పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను స్థలాలను మరోసారి పరిశీలించిన తర్వాత లబ్ధి దారులను గుర్తించి ఎంపిక చేస్తామని వారు అన్నారు.బుధవారం కోళ్ళ గుట్ట తాండా లో ఇందిరమ్మ ఇళ్ల తుది జాబితాను విడుదల చేసేందుకు లబ్ధి దారులను పరిశీలించారు.దీంతో పాటు వన్ నర్సరీ లో మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసిన మొక్కలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేటి సీఎం మహాసభ జయప్రదం చేయండి

- రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్

నవతెలంగాణ - ఆత్మకూరు

నారాయణపేట జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొం టున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్ తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా ముం దుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాలని, ఇట్టి సభకు వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్,బీసీ సెల్, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఆపార్ పై అవగాహన

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా వ్యాప్తంగా అన్ని ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపాల్లతో కంప్యూటర్ ఆపరేటర్లతో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి జిల్లా విద్యాధికారి కార్యాలయం నుంచి ప్లానింగ్ ఆఫీసర్ శేఖర్, మండల విద్యాధికారి మద్దిలేటి హాజరై ఆపార్ పై అవగాహన కల్పించి సందేహాలను తీర్చారు. ఈ సందర్భంగా వారు మాఆట్లాడుతూ. ఆపార్ అనగా ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రీ. కేంద్ర ప్రభుత్వం ఆ పా ర్ కార్డు పేరుతో వన్ నేషన్ వన్ ఐడి కార్డును అందుబాటులోకి తీసుకొచ్చిందని ఇది పూర్తిగా విద్య అవసరాల కోసం ఉపయోగించే గుర్తింపు కార్డుని దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థల్లో, కేజీ టు పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆధార్ తరహాలో ఆపార్ గుర్తింపు కార్డు అందుబాటులోకి రానుందని 17 అంకెలున్న నెంబర్ ఈ కార్డుతో దేశంలో కేజీ టు పీజీ వరకు చదివే విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర పొందుపరిచేలా చేస్తుందన్నారు.

విద్యార్థి ఎల్కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు అన్ని వివరాలు ఇందులో ఉంటాయని ఈ ఆపార్ నెంబర్ ని విద్యార్థి యొక్క జీవితకాల ఐడిగా పరిగణించనున్నారని దీంట్లో విద్యార్థి అకాడమిక్, జర్నీ విద్యా ప్రయాణం, విజయాలు అన్నిటిని పొందు పరచనున్నారని వారు తెలిపారు.

డబుల్ బెడ్ రూంలో లబ్ధిదారులు నివాసం లేనివి గుర్తించి

నోటీసులు జారీ చేయాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



డబుల్ బెడ్ రూమ్ లకు ఇప్పటివరకు పట్టాలు ఇచ్చిన రెండు పడకల గృహాలలో అసలైన లబ్ధిదారులు నివాసం లేనివి గుర్తించి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ కార్యనిర్వాక ఇంజనీర్, గృహ నిర్మాణ శాఖ పీడీ, సంబంధిత తహసీల్దార్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై సమీక్ష నిర్వహించారు. ఇటీవల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పరిశీలించగా వాటిలో ఎవరైతే పట్టాలు పొందారు అట్టి లబ్ధిదారులు నివాసం ఉండటం లేదనే విషయం గుర్తించడం జరిగిందని. జిల్లాలో 1488 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి 543 మందికి నిరుపేద కుటుంబాలుగా గుర్తించి లక్కీడిప్ ద్వారా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరికొన్ని రోడ్డు విస్తీర్ణంలో ఇల్లు, దుకాణాలు కోల్పోయిన వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందని. కానీ ఇచ్చిన ఇళ్లలో అసలు పట్టాదారులు నివాసం ఉండకుండా అద్దెకు ఇవ్వడం మరికొన్ని ఖాళీగా పడి ఉన్నట్లు తెలిసిందని నిబంధనల ప్రకారం అమ్ముకోవడానికి గాని వీలులేదని ఆయన అన్నారు. అందువలన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల జాబితా, ఇటీవల కుటుంబ సర్వేలో ఉన్న ఇంటి నెంబర్ల జాబితాన్ని పరిశీలించి, సంబంధిత తహసీల్దార్ లో తమ వెంట ఇంజనీరింగ్, పోలీస్ సిబ్బందిని వెంట తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఖాళీ ఉన్న వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని అద్దెకు ఉన్న వారికి ఫారం 2 , అసలు పట్టా దారుకు ఫారం వన్ ద్వారా నోటీసులు జారీ చేయాలని ఆయన ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న ఇళ్లను ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఎక్కడైతే 90 శాతానికి పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్నారు అలాంటి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇంకా ఏవి కావాలో నివేదిక సిద్ధం చేసి ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ కార్యనిర్వక ఇంజనీర్ మల్లయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పీడీ హౌసింగ్, తహసీల్దారులు పాల్గొన్నారు.

రాయసముద్రం చెరువుకు రికార్డులు

లోకాయుక్త కు పూర్తి నివేదిక సమర్పిస్తాం: కలెక్టర్



నవతెలంగాణ -వనపర్తిరూరల్

వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల పరిధిలోని రాయినిపేట, రాయసముద్రం చెరువుకు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత లోకాయుక్తాకు పూర్తి నివేదిక సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో లోకాయుక్తాకు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్‌ను గురువారం అదనపు కలెక్టర్ రెవిన్యూ జి.వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డి.ఓ.సుబ్రహ్మణ్యం తో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చినటువంటి రాయిని పేట, వనపర్తి మండల కడుకుంట్ల గ్రామాల రైతులతో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. అన్ని రికార్డులను పరిశీలించిన అనంతరం లోకాయుక్త కు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, కొత్తకోట తహసీల్దార్ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గోన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఆకస్మికంగా సందర్శించారు. సందర్భంగా వారు పాఠశాలలో వంట సామగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేశారు ,రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో తప్పకుండా మెస్ కమిటీ ఉండాలని, వంట సామాగ్రి స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మెస్ కమిటీ సమక్షంలోనే దించుకోవాలని, స్టాక్ దించుకున్నప్పుడు రిజిస్టర్లో లో ఎంట్రీ చేయాలని, విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని వారు సూచించారు. మెస్ కమిటీ విద్యార్థులను పిలిచి స్టాక్ వచ్చినప్పుడు సంతకాలు చేస్తున్నారా లేదా అని అడిగారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరీ డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని వారు తెలిపారు. విద్యార్థులకు భోజనం వడ్డించటానికి ముందు సూపర్వైజర్లు రుచిగా ఉందా లేదో చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని వారు సూచించారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ. ఆహారము, వసతి ఎలా ఉన్నాయని విద్యార్థులను ప్రశ్నించారు బాగానే ఉన్నాయని విద్యార్థులు బదులిచ్చారు. పదవ తరగతి బోర్డు పరీక్షలు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పదవ తరగతి బోర్డు పరీక్షలు జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. వారి వెంట సాంఘిక సంక్షేమ శాఖ అధికారిమల్లికార్జున్, తహసీల్దార్ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధికారులు వారి వెంట ఉన్నారు.



కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

• డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు



నవతెలంగాణ-బిజినేయపల్లి

కేంద్రం పెట్టిన బడ్జెట్ సవరణ చేసి విద్యారంగానికి, ఉపాధి కల్పనకు నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఉందన్నారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగంపై, విద్యారంగంపై బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. ఈ బడ్జెట్ యువతకు ఉపాధి కల్పన పట్ల, విద్యారంగం పట్ల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతను పరిష్కారించడానికి బదులు బడ్జెట్ దానిని మరింత తీవ్రతరం చేస్తుంది. యువతలో ఉపాధి సంక్షోభాన్ని పరిష్కారించడానికి నైపుణ్యాభివృద్ధికి సరియైన కేటాయింపులు లేవు. కేంద్ర బడ్జెట్ కార్పోరేట్లకు అనూకులంగా ఉందని, ప్రజల సంక్షేమం కంటే కార్పొరేట్ లాభాలకే ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి జీరో నిధులు తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థులను, యువతకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి విద్య వైద్యం ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, మల్లేష్, ఆంజనేయులు, పరశురాములు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజలకుపై అవగాహన



నవతెలంగాణ - తెలకపల్లి

తెలకపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలోని గ్రామపంచాయతీ ప్రాంగణంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ ఎయిడ్స్ వ్యాధులపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ కల్పన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అనుబంధంగా సంపూర్ణ సురక్ష కేంద్రం ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపులు నిర్వహి స్తుందని ఈ క్యాంపుల ద్వారా గ్రామల్లో ప్రజలకు హెచ్ఐవీ/ ఎయిడ్స్ సెఫిలిస్ హైపోటైటిస్ -బీ, సీ వంటి సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించి రక్త పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ క్యాంపులో 59 మందికి షుగర్, బీపీ టెస్టులు చేసి వారికి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరమేష్ రెడ్డి, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ శివకుమార్, ఓఆర్‌డబ్ల్యూ సురేందర్, గ్రామ ఏఎన్ఎంలు పి.పద్మ అరుణ, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తండాలో అధికారుల ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని ఏంగంపల్లి తండాలో సారా తయారు చేస్తున్న, అమ్ము తున్నటువంటి ఇళ్లపై ఎక్సైజ్, పోలీస్ అధికారులు గురువారం జాయింట్ రైడ్ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ రైడ్ చేసామని, ఈ రైడ్‌లో దాదాపుగా 200 లీటర్ల బెల్లం పానకాని ధ్వంసం చేసామని తెలిపారు. ఎక్కడ సారాయి, మత్తు పదార్థాలు వినియోగం, తయారీ జరుగుతున్న తమకు తెలియజేయాలని వారన్నారు. ఈ మత్తు పదార్థాల వలన భవిష్యత్ తరాలు నాశనం అవుతున్నాయన్నారు. వీటి నివారణకు అధికారుల యంత్రాంగమే కాకుండా ప్రజలు కూడా తమ సహకారాన్ని అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

• ఎంపీడీవో కృష్ణయ్య



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గల నర్సరీలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని ముచర్లపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామ నర్సరీలను సందర్శించి మొక్కల జర్మినేషన్ ను, వాటరింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలలో నాటిన ప్రతి విత్తనం మొలకెత్తే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. రాంరెడ్డిపల్లి గ్రామంలో గతంలో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులు ప్రారంభించి.. ముచర్లపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి అన్ని రికార్డులు అప్‌డేట్ చేయుటకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ముచర్లపల్లి గ్రామంలో బీఏఐఎఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకొన్న పేపర్ ప్లేట్స్ తయారు యూనిట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీవో నరసింహ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు చక్కటి బోధన చేసి ప్రతిభను కనపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎంఈఓగా భరత్, ప్రధానోపాధ్యాయులుగా యశ్వంత్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు తరగతి గదులకు వెళ్లి చక్కటి బోధన చేశారని, చక్కటి భోజనం చేసిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, స్వాతి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం..

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-వంగూరు

ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తామని జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. 11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించని ఎడల సోమవారం 24న ఛలో కొండా రెడ్డిపల్లి ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తామన్నారు. బాధితులతో చారగొండ నుంచి పాదయాత్ర చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్.శ్రీనివాసులు. జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, పరశురాములు, మండల కార్యదర్శి బి.బాలస్వామి, సీపీఐ తాలూకా నాయకులు సిహెచ్.శ్రీనివాసులు, సీపీఐ(ఎం) నాయకులు నాన్నపాట వెంకటయ్య, బాధితులు అశోక్ రెడ్డి, చిట్టి, అమ్మ అలివేల, వెంకటమ్మ, అశోక్ రెడ్డి, బాల్నారి సుమతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రకృతి వనం.. కళాహీనం

• నిర్వహణ లేక ఎండుతున్న చెట్లు
• పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రం





నవతెలంగాణ-అచ్చంపేట

ఆహ్లాదగ్గరమైన వాతావరణం కల్పించి సేద తీరేందుకు గత ప్రభుత్వం పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. పట్టణంలోని 14వ వార్డు గ్రంథాలయం ఆవరణలో మున్సిపాలిటీ అధికారులు పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. నిర్వహకులు పట్టించుకోకపోవడంతో ఏపుగా పెరిగిన చెట్లకు నీరు పోసేవారు లేకపోవడంతో చెట్లు ఎండిపోతున్నాయి. ప్రకృతి వనంలో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగాయి పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయి. ప్రజల సొమ్ము ఖర్చు చేసి గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, కాలనీ ప్రజలు సేద తీసుకోవడానికి సిమెంటు అరుగులు ఏర్పాటు చేశారు. పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా మారడంతో సిమెంటు అరుగులు వృధాగా ఉన్నాయి. చుట్టూ ఏర్పాటు చేసిన కాంపౌండ్ గోడ కొంత భాగం కూలిపోయింది. తాత్కాలికంగా కంప అడ్డంగా చేశారు. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో విష సర్పాలు వస్తున్నాయని కాలనీ ప్రజలు, గ్రంథాలయ పాఠకులు తెలిపారు.పలుమార్లు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వార్డులోనే పట్టణ పకృతి పరిస్థితి ఈ విధంగా ఉంటే.. కౌన్సిలర్ల వార్డులలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పట్టణ పకృతి వనాన్ని ప్రజలు వినియోగించే విధంగా నిర్వాహణ చేయాలని కాలనీ ప్రజలు, గ్రంథాలయానికి వచ్చే పాఠకులు కోరుతున్నారు.

ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగిస్తాం..



14వ వార్డులో ఉన్న పట్టణ ప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తాం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాం. కాలనీ ప్రజలకు, గ్రంథాలయ పాఠకులకు ఆహ్లాద దకరమైన వాతావరణం కల్పిస్తాం.

- యాదయ్య, మున్సిపల్ కమిషనర్ అచ్చంపేట.

ప్రకృతి వనాన్ని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు..



గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పట్టణ పకృతి వనంలో పరిశుభ్రత పూర్తి అలోపించింది. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. విష సర్పాలు వస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి వెంటనే శుభ్రత చేయాలి. పిచ్చి మొక్కలను తొలగించాలి.

- దశరథం, కాలనీవాసి.

మైనింగ్ తవ్వకాలు ఆపాలంటూ సీఎంకు పోస్ట్ కార్డులు



నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని మైలారం గ్రామ సమీపాన ఉన్న, మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలను ఆపాలని కోరుతూ.. ఆ గ్రామ మైనింగ్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు పంపే కార్యక్రమం చేపట్టినట్లు కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పోస్ట్ కార్డులను సీఎంకు పోస్టు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా తమ సమస్యలను, మైనింగ్ ఆపాలని నిరసనను తెలుపుతూ పోస్ట్ కార్డులు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైలారం గ్రామ మైనింగ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు గుండాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మైనింగ్ తవ్వకాలను మైలారం గుట్టపై ఆపాలని గ్రామస్తులం అందరం అడ్డుకుంటున్నప్పటికీ కాంట్రాక్టర్లు మాత్రం యధావిధిగా తమ పనులు తాము చేసుకుంటూ మైనింగ్ తవ్వకాలను కొనసాగిస్తున్నారన్నారు. గుట్టపై తవ్వకాలతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనతో జీవనం గడుపుతున్నారని, తమ ఊరు ఉనికిని కోల్పోతుందని మనోవేదన చెందుతున్నారన్నారు. మైనింగ్ తవ్వకాలతో గుట్టపై ఉన్న సహజ ఖనిజ సంపద, దేవాలయాలు కనుమరుగవుతాయని.. చుట్టుపక్కల గ్రామాల పశువులు, గేదెలకు, మేకలు గొర్రెలు వంటి జీవాలకు పశుగ్రాసం కరువు అవడమే కాక పక్షి జాతి అంతరిస్తుందని పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని పర్యావరణ పరిరక్షకులు కూడా ధ్రువీకరిస్తున్నారని, అయినప్పటికీ గుట్టపై తవ్వకాలను కాంట్రాక్టర్లు యధావిధిగా కొనసాగించడంలో ఎంతవరకు న్యాయం ఉందని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరకే పోస్ట్ కార్డుల ఉద్యమం ఆగదని, సుప్రీంకోర్టుకు, కేంద్ర ప్రభుత్వానికి గ్రామ ప్రజలందరి తరపున మైలారం గుట్టపై మైనింగ్‌ను ఆపాలని కోరుతూ పోస్ట్ కార్డులను పంపుతూనే ఉంటామని తెలిపారు. గ్రామ ప్రజలందరూ మైనింగ్ తవ్వకాలను ఆపాలని కోరుకుంటున్నామని ప్రభుత్వం సంబంధిత ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు స్పందించి మైలారం గుట్టపై జరుగుతున్న మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి గడ్డం దేవసమి, కోశాధికారి గుండాల అనిల్, సుంకరి లింగయ్య, సత్యం, రమేష్, ఎలికంటి పర్వతాలు తదితరులున్నారు.



పూలే, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి : ఆర్ఎంపీ డాక్టర్ వేణు

నవతెలంగాణ-బిజినేపల్లి

యువత పూలే, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆర్ఎంపీ డాక్టర్ వేణు అన్నారు. బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో కులవిక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాలలో అంటారని తనం కొనసాగుతుందని దానిని నిర్మూలించేందుకు యువత ముందుండాలన్నారు. కేవీపీఎస్ సంఘం కుల వివక్ష అంటరానితనం కుల నిర్మూలన కోసం పోరాడుతుందని తెలిపారు. పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శంగా ముందుకు తీసుకెళ్లాలని కేవీపీఎస్ క్యాలెండర్ ముద్రించబడుతుందన్నారు. మహనీయుల చిత్రపటాలు వారి విలువైన నినాదాలతో నేటితరం స్ఫూర్తి పొందే విధంగా క్యాలెండర్ ముద్రించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న, జిల్లా ఉపాధ్యక్షులు సూర్య పాక హనుమంతు. జక్కి వీరస్వామి, డొక్కా శీను, కసరి చెన్నయ్య తదితరాలు పాల్గొన్నారు.

పాల సేకరణ పెంచి విజయ డైరీ అభివృద్ధికి కృషి చేయాలి

• విజయ డైరీ డెవలప్‌మెంట్ అధికారిణి కవిత



నవతెలంగాణ-అచ్చంపేట

గ్రామీణ ప్రాంతాలలోని రైతుల నుంచి నాణ్యత గల పాలు సేకరించి విజయ డైరీ అభివృద్ధికి కృషి చేయాలని నాగర్‌కర్నూల్ డైరీ డెవలప్మెంట్ అధికారిణి కవిత అన్నారు. గురువారం పట్టణంలోని పాలసీ తలీకరణ కేంద్రంలో పాల సేకరణ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. పాల సేకరణ తగ్గకుండా పాడి రైతులతో స్నేహపూర్వకంగా ఉండాలని ప్రైవేటు సంస్థలకు దీటుగా పాల సేకరణ చేయాలన్నారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉంటేనే అధిక పాలను ఇవ్వడం జరుగుతుందని విజయ డైరీ ద్వారా సబ్సిడీ పశుగ్రాస విత్తనాలు, దాణా, మినరల్ మిక్చర్, క్యాల్షియం సరఫరా చేసేందుకు కృషి చేస్తామన్నారు. అచ్చంపేటలో 63 సెంటర్ల ద్వారా ఇంతకుముందు ప్రతిరోజు 10వేల లీటర్లు పాల సేకరణ జరిగింది. ప్రస్తుతం ఏడువేలు పాలు మాత్రమే వస్తున్నాయి. పాలలో ఫ్యాట్ 6, 7, 8శాతం వచ్చే విధంగా నాణ్యతమైన పాల సేకరణ పెంచాలన్నారు. ఫ్యాట్‌ను నిర్ధారించే పరికరాలు, పాలను కొలిచే యంత్రం, రైతుల జాబితా నమోదు చేసుకునే రిజిస్టర్లు ఇవ్వాలని, గేదె పాల ధరలు పెంచాలని, పాల సేకరణ ఏజెంట్లు డైరీ డెవలప్‌మెంట్ అధికారిని అడిగారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని త్వరలోనే సరఫరా చేస్తామని తెలిపారు. పాడి పశువుల ఆరోగ్యంగా ఉండాలంటే పచ్చి పశుగ్రాసం పెట్టాలని ప్రజలకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, మేనేజర్ రాములు, పాల బూతు ఏజెంట్లు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగ వీడుకోలు సమావేశం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పద్మావతి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫేర్వెల్(వీడ్కోలు) పార్టీని గురువారం రోజు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ కే తిరుమల్ రావు, కరస్పాండెంట్ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట,పాటలతో పలువురిని అలరించారని ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ గత వార్షిక పరీక్షలో మంచి ప్రతిభ చూపించిన చంద్రకల్ గ్రామానికి చెందిన వినయ్ కుమార్ కు కళాశాల యాజమాన్యం మెమెంటో అంద జేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. తిరుమలరావు కరస్పాండెంట్ ఆర్.నరేందర్ అధ్యాపకులు బి. రాజవర్ధన్ రెడ్డి జి. భాస్కర్ కె. శ్రీధర్ గౌడ్, వీణా చంద్రకళ, క్రాంతి,లత తదితరులు పాల్గొన్నారు.

మరో బ్యాంక్ ఏర్పాటు చేయాలి

• ఉన్న బ్యాంకులో ఖాతాలు ఎక్కువ ఉండడంతో అవస్థలు
• చిన్న పనికి కూడా పొద్దంతా ఎదురు చూపుత



నవతెలంగాణ - వంగూరు

వంగూరు మండల కేంద్రంలో మరో బ్యాంకు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. 27 గ్రామపంచాయతీలకు ఒకటే బ్యాంకు ఉండడంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1981లో ఏర్పాటు అయిన ఐఓబి బ్యాంకులో మొత్తం ఖాతాలు 34 వేలు గాను సేవింగ్ ఖాతాలు 22 వేలు, క్రాప్ లోను ఖాతాలు 7 వేలు, మహిళా సంఘాల పొదుపు ఖాతాలు 3 వేలు, ఇతర ఖాతాలు 2 వేలు ఇలా ఐఓబి బ్యాంకులో ఎక్కువ సంఖ్యలో ఖాతాలు ఉండడంతో నిత్యం బ్యాంకు రద్దీతో కిటకిటలాడుతుంది. ఖాతాలో ఎన్ని డబ్బులు ఉన్నాయో చూసుకోవాలంటే కూడా పొద్దంతా పడికాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. 20-30 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి పని కాక విసుకు చెంది తిరిగి వెళ్లిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయని వాపోయారు. గతంలో ఉన్నవారు బ్యాంకు ఏర్పాటు కొరకు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదని అన్నారు. బ్యాంకు సిబ్బందికి పని ఒత్తిడి ఉండడంతో ఖాతాదారులపై విసుకు చెంది కసురుకోవడం, తిట్టడం వంటివి చేస్తున్నారనీ తెలిపారు. ఇప్పటికైనా మండల పెద్దలు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ స్పందించి వంగూరు మండల కేంద్రంలో ఒక బ్యాంకుని ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని కోరారు.

పొద్దంతా పడిగాపులు కాయాలి..



చిన్నపని ఉందని బ్యాంక్‌లోకి వెళితే పొద్దంతా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఖాతాలు ఎక్కువ ఉండడంతో వంగూరు మండల కేంద్రంలో మరొక బ్యాంకును ఏర్పాటు చేయాలి.

- బండపల్లి బాలస్వామి, ఖాతాదారుడు, వంగూరు.

బ్యాంక్ సిబ్బంది కసురుకుంటున్నారు..



బ్యాంకు సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువ కావడంతో ఖాతాదారులపై కసురుకోవడం తిట్టడం జరుగుతుంది. కావున మండల కేంద్రంలో ఒక బ్యాంకుని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- లట్టుపల్లి మురళి, ఖాతాదారుడు వంగూరు.

క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

• కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు



నవతెలంగాణ - ఊరుకొండ

చిన్ననాటి నుంచి విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ప్రాముఖ్యమని క్రీడల ద్వారా సాయినగర్ దాటియంతోపాటు ఏకాగ్రత పెరుగుతుందని.. క్రీడలను క్రీడాకారులను స్వచ్ఛందంగా ప్రోత్సహించడం అభినందనీయమని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాల బాలికల జిల్లా జట్లకు మాదారం మాజీ సర్పంచ్ నిఖిల్ రెడ్డి క్రీడ దుస్తులను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల జట్లు వికారాబాద్‌లో జరుగుతున్నటువంటి 34వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్‌లో పాల్గొనడానికి నాగర్‌కర్నూల్ జిల్లా జట్లు బయలుదేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఆర్గనైజ్ సెక్రెటరీ రమేష్, మోహన్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
నారాయణపేట
శుక్రవారం ఫిబ్రవరి 21, 2025 www.navatelangana.com

సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

- ఏర్పాట్లను పరిశీలించిన మల్టీజోన్ -2 ఐజీపీ సత్యనారాయణ
- నేడు నారాయణపేటకు సీఎం రాక

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటన సందర్భంగా గురువారం మల్టీజోన్ -2 ఐజీపీ సత్యనారాయణ, జోగులాంబ జూన్ 7 డీఐజీ ఎల్ ఎస్ చౌహన్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నారాయణపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా హెలీప్యాడ్ నుంచి పెట్రోల్ బంకు వరకు అక్కడి నుంచి మెడికల్ కాలేజ్ వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. వీఐపీ కాన్వాయ్ వెళ్లే సమయం లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ మీటింగ్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహబూబ్ నగర్, మరికల్, దేవరకద్ర నుంచి వచ్చే వారికి అప్పక్ పల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కు రైట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నారాయణపేట, మక్తల్ నుంచి పబ్లిక్ మీటింగ్ కు వచ్చే వారికి అప్పక్ పల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కి లెఫ్ట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పబ్లిక్ మీటింగ్ కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

సీఎం సభా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యేలు..

నారాయణపేట జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు వస్తున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి, అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.చిక్కుడు వంశీకృష్ణ, షాద్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, ముఖ్య నాయకులు సభా స్థలాన్ని పర్యవేక్షించారు. అనంతరం మీడియాతో మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించడానికి విచ్చేయనున్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









సీఎం సభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూర్య మోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - మరికల్

నారాయణపేటలో శుక్రవారం జరిగే ముఖ్యమంత్రి సభను మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూర్య మోహన్ రెడ్డి కోరారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేట నియోజ కవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనకు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు 1000 బైక్‌లతో ర్యాలీగా తరలిరావాలని మరికల్ మండల, పరిధి గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, ఓబీసీ సెల్ అధ్యక్షులు పి.సత్యన్న, సీనియర్ నాయకులు పీ.గోవర్ధన్, పీ. రామకృష్ణారెడ్డి, పీ. రాఘవేందర్, కుర్మయ్య, సోమిరెడ్డి ,సత్యనారాయణ ,శ్రీనివాసులు, జాకీర్, మొగులయ్యన, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల పై అవగాహన



నవ తెలంగాణ - ఊట్కూర్

ఓ ఎం ఐ ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని అంబేద్కర్ కళాభవనంలో గురువారం ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీయూ జిల్లా అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ చైల్డ్ రైట్స్‌పై పిల్లల కోసం ప్రత్యేకంగా 1098 నెంబర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు . అనంతరం పోస్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో ఉన్న వివిధ స్కీమ్స్ సుకన్య సంమృద్ధి యోజన పథకం అమలుపై వివరించారు. ఎస్ఐ కృష్ణం రాజు మాట్లా డుతూ చట్టాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ తో అనర్థాలు సైబర్ నేరాలు,బాల్య వివాహాలు, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓ ఎం ఐ ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతూ ఓ ఎం ఐ ఎఫ్ ఉమ్మడి జిల్లాలో 350 గ్రామాల్లో జోగిని వ్యవస్థపై ఒంటరి మహిళల సమస్యలపై బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, మహిళల హింసా అనారోగ్య సమస్యల పై పని చేస్తోందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన మంత్రి భీమా పాలసీలు పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ లో కలిగే పథకాలు సద్వినియోగం చేసుకోనీ ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. ఆడపిల్లలను చదివించాలని అందరిని సమానంగా చదివించాలని సూచించారు. అనంతరం సమావేశంలో హాజరైన అధికారులను శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ తిరుపతయ్య, చైల్డ్ లైన్ నరసింహులు, శ్రావణ్ కుమార్, పోస్ట్ ఆఫీసర్ బాల కిష్టయ్య, నర్సన్న , రాజు, ఎస్సై కృష్ణంరాజు, ఓ ఎం ఐ ఎఫ్ మండల కోఆర్డినేటర్ నరసింహులు, కే నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు, సుకన్య , రజని, ఉమా , భాగ్య , అంజమ్మ, మంగమ్మ, జోగిని, మహిళలూ. నాగమ్మ జయలక్మీ. అంబేద్కర్ సంఘం నాయకులు ఆర్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైనభోజనం అందించాలి

- పీడీఎస్‌యూ జిల్లా సహాయకార్యదర్శి వెంకటేష్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని అన్నారు. ఈ విషయంపై మధ్యాహ్న భోజన కార్మికులను ప్రశ్నించగా వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పురుగులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు పిడిఎస్యు నాయకులతో మాట్లాడుతూ పురుగుల అన్నం తినలేక ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. ఇకనైన సంబంధిత అధికారులు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించాలని కోరారు. విద్య రంగాన్ని బలోపేతం చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య రంగాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని అన్నారు. ఇది ముఖ్యంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుండా పెడుతున్నారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు భోజనం లో పురులోస్తున్నయి అని వర్కర్స్ ను అడగగా మీరు వచ్చి ఏరండి అనీ విద్యార్థులను బెదిరించె ప్రయత్నం చేస్తున్నారన్నారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు తినే ప్లేట్లను శుభ్రం చేసుకునే పరిసరాలలో శుభ్రంగా లేకపోవడమే కాకుండా ఆ ప్రదేశంలో నీలు నిలిచి ఉంటున్నాయనీ అన్నారు. దానివల్ల ఆ ప్రదేశంలో దుర్గంధపు వాసన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ య జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, జిల్లా నాయకులు పూజ,అపూర్వ, నవీత, శివరంజని తోపాటు మిగతా నాయకులు పాల్గొన్నారు.

మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన .. కాంగ్రెస్ నేత ఉదిత్‌రాజ్‌ను శిక్షించాలి

- బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఎలిగండ్ల వెంకటేష్

నవ తెలంగాణ - ధన్వాడ



మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన .. కాంగ్రెస్ నేత ఉదిత్‌రాజ్‌ను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన్ సమాజ్ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్ ఎలిగండ్ల వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత ఉధిత్ రాజ్ ,రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో బహిరంగంగా మాయా వతి తల తీసేయాలని మాట్లాడటం, యావత్ భారతదేశంలోని 85శాతం ఉన్న బహుజనులను, బహుజన మహిళలను అవమానించడమేననీ, ఈ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని బహుజనుల కోసం త్యాగం చేసిన మహా నాయకురాలుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం అని, కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ఉదిత్ రాజ్ ను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని, అలాగే ఉదిత్ రాజ్‌ను అక్కడి ప్రభుత్వం తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల కోఆర్డినేటర్ గుర్రం రాజు, మైనార్టీ కన్వీనర్ మహిముద్, మండల నాయకులు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెట్ల పూజ

నవ తెలంగాణ - గట్టు

మండలంలోని బల్గెర గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శివ స్వాములు మెట్ల పూజ కార్యక్రమానికి బాసు హనుమంతు నాయుడు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివ స్వాములకు బాసు హనుమంతు నాయుడు స్వయంగా భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో శివ స్వాముల మెట్ల పూజ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. శివ స్వాములు శివ భక్తులు భక్తిశ్రద్ధలతో ఏకనామస్మరణతో పూజలు నిర్వహించినందుకు స్వాములందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆ పరమశివుని ఆశీస్సులతో గద్వాల్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండి , అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలని, రైతులు పాడి పంటలతో సుఖ సంతో షాలతో ఉండాలని వారు ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, శివ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కోటకొండను మండలంగా ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి
- సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము



నవతెలంగాణ - నారాయణపేట

అన్ని అర్హతలు ఉన్నా కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బీ.రాము అన్నారు. నారాయణపేట ప్రాంత ప్రజల చిరకాల కోరిక 69 జీవో అమలు పనులు ప్రారంభించడానికి స్వాగతిస్తున్నామని, నారాయణపేట మండలంలోనే పెద్ద గ్రామమైన కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. నారాయణపేట మండల కేంద్రానికి కోటకొండ దూరంగా ఉంటుంది. చుట్టు ప్రక్కల దాదాపు 15 - 20 గ్రామాలకు కేంద్ర బింధువుగా కోటకొండ ఉందని పేర్కొన్నారు. గ్రామంలో చాలా కాలం క్రితం నుంచి హైస్కూల్, ఎస్బిఐ బ్యాంకు, ప్రాథమిక వైద్యశాల (పి.హెచ్.సి.), ఆయుర్వేదిక్ విద్యాలయం, పశువైద్య శాల, విద్యుత్ సబ్ స్టేషన్, టెలిఫోన్ ఎక్ఛేంజ్, పోస్టాఫీస్, పాతసింగిల్ విండో(పీ.ఏ.సీ.ఎస్.) కేంద్రం, భారీ ఎత్తున జరిగే వారాంతపు సంత వ్యాపారానికి అన్ని రకాల అనుకూలతలు కలిగిన రోడ్డు రవాణా వసతి కలిగి ఉంది. భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన రాజకీయ పార్టీలు, వాటి మధ్య ఘర్షణ, ఐక్యతతో ఎంతో చైతన్య వంతమైన గ్రామం. ఒక మండలంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు కలిగిన గ్రామం కోటకొండ అన్నారు. సామరస్యత, సహకారం మెండుగా కలిగిన గ్రామం. కోటకొండ మండలంగా ఏర్పాటు అయితే ఒక ఆదర్శ మండలంగా ఉంటుందనుటలో ఎలాంటి అతిశయోక్తి ఉండదని, కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోటకొండ గ్రామ ప్రజలది మాత్రమే కాదని, చుట్టుపక్కల 15, 20 గ్రామ ప్రజలందరి ఆకాంక్ష అని పేర్కొన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ చొరవతో కోటకొండ మండల సాధన సమితి అన్ని పార్టీల ప్రాతినిథ్యంతో ఏర్పాటై 2023 మే 10వ తేదీ నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు 155 రోజులుగా కోటకొండ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు కొనసాగించినట్లు తెలిపారు. 2025 జనవరి 16,17, 18, తేదీలలో నారాయణపేట జిల్లా కేంద్రంలో మూడు రోజులు ధర్నాలు నిర్వహించినట్లు తెలిపారు. మండల సాధన ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం కూడా ఉందని, కాంగ్రెస్ నాయకులు కుంబం శివకుమార్ రెడ్డి మూ డు రోజులు జరిగిన ధర్నాలు భాగంగా మూడవ రోజు ధర్నా ధర్నాకు విచ్చేసి ముఖ్యమంత్రితో మం డలం ప్రకటన చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందరూ ఏదో రూపంలో దీక్షలోనూ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మండలం గా ఏర్పాటు చేయించే బాధ్యత వారి మీద ఉంటుందని ఆరోజు చెప్పడం జరిగింది. స్వయాన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట ఎన్నికల బహిరంగ సభలో కోటకొండ, గార్లపాడ్ , కాన్ కుర్తి గ్రామాలను మండ లాలుగా ఏర్పాటు చేస్తా మని వాగ్దానం చేసిన పరిస్థితి ఉన్నదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి సంవత్సరం గడిచింది. స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి కి , కాంగ్రెస్ నాయకులు డీసీసీ మాజీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి కి సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీగా పదే పదే గుర్తు చేస్తూ వస్తున్నామని తెలిపారు. మండలం ఏర్పాటు అవుతుందని డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చెప్తూ వస్తున్నారే తప్పా స్పష్టమైన హామీ ఇచ్చినదేది స్పష్టంగా అర్థం అయితున్నది. 11 కొత్త మండలాలు 200 గ్రామ పంచాయతీలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లుగా వార్తలు వచ్చాయని, పేట నియోజ కవర్గంలోని మూడు గ్రామాలు కోటకొండ ,గార్లపాడ్ ,కాన్ కుర్తి పరిస్థితి ఏంటి ? సుదీ ర్ఘంగా పోరాటం చేశామని అన్నారు. తప్పక మండలాలుగా ప్రకటించాలనే ఉద్దేశంతోనే వాటిని ఈ 11 మండలాల జాబితాలో చేర్చా లని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కోరుతు న్నదని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు జయ, డివిజన్ నాయ కులు బి. నరసింహ, హాజీ, రాములు, నారాయణ, వెంకట్ రా ము, మండల నాయకులు,సాయిలు, భీమేష్, రామాంజనేయులు,రాము,డి. నరసింహ, అశోక్, పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లాకు సాగునీరందించాలి : ఏఐయూకేఎస్



నారాయణపేట : నారాయణపేట జిల్లాకు నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ మార్చు చేసి జూరాల బ్యాక్ వాటర్ నుంచి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. యాదగిరి ఒక ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 21న జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత తెలంగాణలో లేబర్ జిల్లాగా, వలసల జిల్లాగా పేరుగాంచిన పాల మూరు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, కర్ణాటక బార్డర్‌లో ఉన్న నారాయణపేట డివిజన్ అనా థిగా అన్యాయానికి గురవుతున్న ప్రాంతం తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా ఈ ప్రాంత వెనుక బాటుతనాన్ని అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడడం జరిగింది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కొత్త జిల్లాల పునర్నిర్మాణంలో భాగంగా నారాయణపేట జిల్లా కోసం సకల జనుల ఉద్యమం పెద్ద ఎత్తున నిర్వహించడంతో ఈ ఉద్యమ తాకిడికి తలొగ్గిన కేసీఆర్ ప్రభుత్వం ఫిబ్రవరి 16 2019 న జిల్లా ఏర్పా టు ఉత్త ర్వులు జారీ చేసి మరుసటి రోజు కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ప్రారంభించి జిల్లాను అమల్లోకి తీసుకు వచ్చి ంది. దాంతో సకల జనులు సంబరాలు చేసుకున్నారు. ఉపాధి అవకాశాలు లేక రైతులు, వివిధ చేతి వృత్తులవారు కూలీలుగా మారి ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వలసపోతున్న పరిస్థితి.

చెంతనే కృష్ణమ్మ పరుగు- నది ఒడ్డునే సాగునీరు కరువు..

నారాయణపేట జిల్లాలోని కృష్ణ మండలం నుంచి కృష్ణ నది గలగల పారుతున్న పాలకుల చిత్తశుద్ధి లోపం వల్ల ఈ ప్రాంత కష్టాలు తీర్చలేదు ఎగువ ప్రాంతం నుంచి దిగువకు పారుతున్న కృష్ణ నది జలాలను ఈ ప్రాంత ప్రజలకు అందించడంలో గత పాలకులు విఫలమయ్యారు. ఫలితంగా లక్షలాది ఎకరాల సాగు భూమి సాగునీరు లేక బీళ్లుగా మారాయి. కేవలం వర్షం పైనే ఆధారపడి వ్యవసాయం సాగిస్తుండడంతో వర్షాభావంతో పంటలు పండక అప్పులు తీరక గుంపు మేస్త్రీల ద్వారా అడ్వాన్సు తీసుకొని (మట్టి పనికి)అతి తక్కువ కూలికి ముంబాయి, బెంగళూరు, గుజరాత్, పూణే, ఢిల్లీ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు పిల్లా జెల్లలతో వలసలు వెళ్లి ప్రాజెక్టులు, కాలువలు, రైలు మార్గాలు, తోపాటు అనేక నిర్మాణ రంగంలో రక్తం ధారపోశారు. వలసలు వెళ్లిన దగ్గర అనారోగ్యానికి గురై ప్రమాదవశత్తు కూలీలు మరణిస్తే ఖననం కోసం సొంత గ్రామాలకు తీసుకురాలేని స్థితి, గ్రామాల్లో ఉన్న తల్లో, తండ్రో ఇతర కుటుంబ సభ్యులు మరణిస్తే చివరి చూపుకు నోచుకోని దౌర్భాగ్యమైన దుర్భర జీవనం కొనసాగించారు. వలసలు ఆగాలంటే భూములు పచ్చబడాలి ప్రధా నంగా సాగునీరు అందించి ఉపాధి కల్పించడం ఒక్కటే శరణ్యం. గత పాలకులు జిల్లా అభివృద్ధి కోసం సాగునీరు అందించి భూములు శేష్యశ్యామలం చేస్తారని ,యువతకు ఉపాధి కల్పించి వలసలు నివారిస్తారని, ఉన్నత సాంకేతిక విద్యను అందించి ఉద్యోగాలు కల్పిస్తారనే ప్రజలు ఆశలు ఆవిరైపోయాయి. నారాయణపేట భౌగోళికంగా జిల్లాగా మాత్రమే ఏర్పడి కలెక్టర్, ఎస్పీ ఆఫీసులు వచ్చాయి తప్పా ఈ ప్రాంత వాసులు కోరుకున్న సాగునీరు, ఉపాధి కల్పనకు అవస రమైన పరిశ్రమలు ఏర్పాటు కాక జిల్లా ఏర్పడిన ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి అందని ద్రాక్షల మిగిలి పోయింది. 2023 డిసెంబర్‌లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికలలో నారా యణపేట జిల్లా అభివృద్ధిలో గత పాలకుల నిర్లక్ష్యాన్ని గుర్తుచేసుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడించి వరుసగా మక్తల్, నారాయణపేట్, కొడంగల్ నియో జకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించి పట్టం కట్టారు. ఈ ప్రాంతం నుంచి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ఎన్నిక కావడంతో నారాయణపేట జిల్లా ప్రజలు సంబరపడ్డారు ఈ ప్రాంతం నుంచి ముఖ్య మంత్రి అయితే ప్రాంత దశ దిశ మారుతుందని నారాయణపేట జిల్లా లోని భూమికి సాగునీరు అందుతుందని పరిశ్రమలు వెలసి నిరుద్యోగ సమస్య అటుకే క్కుతదని ఉన్నత విద్యాలయాలు ఏర్పడి విద్యార్థులు ఉన్నతమైన చదు వులను అందుకుంటారని కలలు కంటూనే ఉన్నారు. ఈ జిల్లా మొత్తం భౌగోళిక విస్తీర్ణం 23 36 చదరపు కిలోమీటర్లు. జిల్లాలో మొత్తం వ్యవసాయ భూమి 5 లక్షల 73వేల 842 ఎకరాలు సాగు యోగ్యమైన భూమి. నారాయణపేట నియో జకవర్గం 204 72 ఎకరాలకు, మక్తల్ నియోజకవర్గంలో 25 783 ఎకరాలకు, కొడంగల్ నియోజకవర్గానికి 53,745 ఎకరాలకు ఈ రకంగా ప్రాజెక్టు మొత్తం పూర్తి అయితే ఒక లక్ష ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతం నుంచి ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత భూములకు నీరు అందించుటకు డిజైన్ మార్చి రీడిజైన్ చేసి జూరాల బ్యాక్ వాటర్ నుంచి నారాయణపేట జిల్లాకు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతలతో పాటు పాలమూరు రంగారెడ్డి ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలి.

గ్రామ పంచాయతీ కార్మికులకు.. సీఎం హామీని నిలబెట్టుకోవాలి : టీయూసీఐ



నవతెలంగాణ - నారాయణపేట

గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంగా సమ్మె వద్దకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఈనాటికీ గ్రామ పంచాయతీ కార్మికుల గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అని టీయూసీఐ నాయకులు అన్నారు. నేడు శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నారాయణపేట జిల్లా బహిరంగ సభకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్‌పై ప్రతి నెల 5వ తారీఖు లోపు జీతాలు వచ్చేటట్టుగా మాట్లాడాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌కు.. వికారాబాద్ బయలుదేరిన పేట జిల్లా జట్లు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మద్దూర్ క్రీడా ప్రాంగణం నుంచి నారాయణపేట సబ్ జూనియర్ బాల బాలికల జట్లు రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌కు వికారాబాద్ బయలు దేరినట్లు నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి వెంకటప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, భాషోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్. యశ్వంత్ మాట్లాడుతూ క్రమశిక్షణ మరియు నైపుణ్యాలతో ప్రదర్శించి కబడ్డీకి మన నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. బాల బాలికల జట్లు రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు. బాలికల కోచ్ మేనేజర్లు గా శారద రేణుక, బాలుర కోచ్ మేనేజర్ గా వెంకటప్ప, శివ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బాలాజీ, రఘు, సూర్య ప్రకాష్‌లు పాల్గొన్నారు.

మందులు, కళ్లాద్దాల అందజేత

నవతెలంగాణ - క్రిష్ణా

కృష్ణ మండలంలోని కున్సి గ్రామంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి గురువారం ఉచిత మందులు, కళ్లద్దాలను అందజేశారు. మఖ్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలం కున్సి గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 50 మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి కున్సి చేరుకున్న వారికి గురువారం ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు, బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, మాజీ ఎంపీపీ లింగప్ప, నాయకులు పల్లె సురేష్, ఎ రవికుమార్, ఆంజనేయ గౌడ, నూరుద్దీన్, బోయ నరసింహ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



పీఎఫ్, ఈఎస్ఐలను విడుదల చేయాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పది నెలల పీఎఫ్ , ఈఎస్ఐ బకాయిలను విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత పది నెలలుగా పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పీఎఫ్ నగదును ఎప్పటికప్పుడు కార్మికుల ఖాతాలో జమ చేయకపోవడం వల్ల కార్మికుల అవసరాల రీత్యా, రిటైర్మెంట్ తర్వాత గాని నగదును తీసుకునేందుకు అనేక అవాంతరాలు ఎదురవుతాయని అన్నారు. అదే విధంగా మరణించిన వారికి రిటైర్మెంట్ అయిన వారికి పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ నగదును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా 3, 4 నెలలకు ఒకసారి వేతనాలు చెల్లిస్తున్నారని, కార్మికుల వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం వల్ల అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటర్ సప్లై , ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.10000 వేతనం తక్కువగా ఇస్తున్నారని, వారికి కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొంత మంది లైన్ మెన్లు ఎలక్ట్రిషన్ లపై పెత్తనాన్ని చెలాయిస్తూ పరుషపదజాలంతో దూషిస్తున్నారని, విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు, సబ్బులు నూనెలు రహదారులను ఊడ్చే పొరకలకు సంబంధించినవి సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, హెచ్ రవి , కోశాధికారి మహేష్, రఘు , సహాయ కార్యదర్శులు హనుమంతు, లలితమ్మ , కమిటీ సభ్యులు నాగమణి, వెంకటేష్, రాము, పరశురాం, శివకుమార్, రామేశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ - ధరూర్

ఖమ్మంలో శుక్రవారం జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ టీయూసీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షులు సీ. హనుమంతు కోరారు. గురువారం ధరూరు మండలం ఉప్పేరు మిల్లు హమాలీలు యూనియన్ ఆధ్వర్యంలో అందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షులు సీ. హనుమంతు మాట్లాడుతూ మిల్లు వర్కర్స్‌కు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని, హమాలీ, ఆపరేటర్స్ దినసరి కూలీ గుమస్తాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మిల్ వర్కర్స్‌కు సామాజిక భద్రత కింద కనీస పెన్షన్ నెలకు రూ.6000లు అందించాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించే విధంగా జీఓ రూపొందించాలన్నారు. మరణించిన వారికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను తగ్గించాలని, గతంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు మంత్రులకు ఎమ్మెల్యేలకు అనేకసార్లు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే హమాలీ మిల్లు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో జరిగే మహాసభలను హమాలీ మిల్లు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలు, అంజనేయులు,సహదేవుడు,లింగన్న, రవి , వెంకటన్నతదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీని తొలగించాలి

• ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం

జిల్లా అధ్యక్షులు, మాచర్ల ప్రకాష్



నవతెలంగాణ - ధరూర్

ఎస్సీ కార్పొరేషన్ ఈడీని పదవి నుంచి తొలగించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా లో భూమి లేని నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి కోసం గత ప్రభుత్వంలో వచ్చిన రూ.11 కోట్ల రూపాయలు కార్యాలయాలలో ఏసీ రూములలో కూర్చొని భూమి దొరకలేదనే సాకుతో దళితుల అభివృద్ధికి, జీవనోపాధికి వినియోగించకుండా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, తహసీల్దార్ చేశారని అన్నారు. రూ. 11కోట్లు వెనక్కి పంపించి దళితులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. రూ. 7 లక్షలకు ఒక ఎకరా భూమి దొరుకుతుందని , అధికారులు దళితుల కోసం భూములు చూడకుండా భూములు దొరకడం లేదని తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా దళితులకి వచ్చిన డబ్బులు మనకు ఖర్చు చేయకుండా వెనక్కి పోవడం చాలా అన్యాయం అన్నారు. భారత్ మాల రోడ్లకు, వివిధ ప్రాజెక్టులకు వందల ఎకరాల భూములు రూ.4,5 లక్షలకు దొరుకుతాయి కానీ దళితులకు మాత్రమే భూములు దొర కడం లేదా అని ప్రశ్నించారు. నిరుపేద దళితులను అధికారంలో ఉన్న వారు అభివృద్ధి చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దళితులకు బడ్జెట్‌లో కేటాయించిన రూ.25 వేలకోట్లు నిధులు దళితుల కోసం ఖర్చు చేయడం లేదని , దళితులకు భూములు, వ్యాపారాలు లేకుండా, జరిగే కుట్ర ఏండ్ల నుంచి జరుగుతుందని అన్నారు. వెనక్కి వెళ్లిన రూ.11 కోట్ల రూపాయలు తిరిగి గద్వాలకు ఇవ్వాలని తాము భూములు చూపిస్తామని అన్నారు. దళితుల ఐక్యమంత్యంతో బెరసారాలు ఆడే రాజకీయాలు, శక్తిని పెంపొందించుకోవాలనీ దళితులు ఐక్యం కావాలని కోరారు. రూ.11 కోట్లు వెనక్కి పంపేలా చేసి దళి తులకు అన్యాయం చేసిన జోగులాంబ గద్వాల ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబుని ఆ కుర్చీ నుంచి తొలగించాలనీ డిమాండ్ చేశారు.

ముగిసిన శిక్షణ

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో ఆరోగ్యం, ఆహారం, పోషణ , లింగ సమా నత్వం తదితర అంశాలపై గ్రామైక్య సంఘ లీడర్లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా వీఓఏ లకు, ఆయా అంశాలపై అంశాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఏపీఎం జయకర్, సీసీలు ఆంజనేయులు, రామకృష్ణ, దేవదాసు , జ్యోతి , శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



రేపు జాబ్ మేళా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ , ఉపాధి కల్పించుటకు ఈనెల 22 వ తేదీన ఉదయం 11.00 గం. లకు బిసి స్టడీ సర్కిల్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ యం.ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉండి విద్యార్హత ఎస్ ఎస్ సీ, ఇంటర్, ఐటీఐ ఎలక్ట్రీషియన్ డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనతంరం హైదరాబాద్ , కర్నూల్ , గద్వాల్ జిల్లాల నందు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రథం ఫౌండేషన్ గద్వాల నందు(ఫోర్ వీలర్, హోటల్ మేనేజ్మెంట్, నర్సింగ్, డేటా ఎంట్రీ, షోరూం హెూస్ట్)లతో పాటు నవభారత్ ఫర్టిలైజర్స్ (మార్కెటింగ్)లో అబ్బాయిలకు మాత్రమే ఎల్ అండ్ టి కంపెనీ(మైక్రో ఫైనాన్స్ మార్కెటింగ్), కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్ 9948570242, 6303430789 సంప్రదించాలని కోరారు.

జాబ్ కార్డున్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలి

• కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - గట్టు

జాబ్‌కార్డులు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గట్టు మండలంలోని మండల మహిళా సమాఖ్య భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. జాబ్‌కార్డు సృష్టి, డేటా ఎంట్రీ వివరాలను, రిజిస్టర్ లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర్చించి, ఉపాధి హామీ పనుల అమలుపై స్పష్టమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామీణ వర్గాల అభివృద్ధికి, వారికి అవసరమైన జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణ మరియు సాధికారత కల్పించ డానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని చేస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులు పూర్తవుతున్న నేపథ్యంలో, ఉపాధి హామీ పనుల ద్వారా మరిన్ని గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీలో ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు ఉండేలా చర్యలు తీసుకుని, వారు పని కోసం డిమాండ్ చేసే విధంగా అవగా హన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులు పారదర్శకంగా సాగేందుకు ప్రతి పనికి సంబంధించి మెజర్‌మెంట్ బుక్ పూర్తిగా స్పష్టంగా ఉండాలని, పనుల కొలతలు, వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పనులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో క్రింద చేపడుతున్న పనుల వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏపీవోలు, ఈసీ,ఫీల్డ్ అసిస్టెంట్లు అందు బాటులో ఉండి పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీఓ చెన్నయ్య, ఏపీఓ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్స్, ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

• కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - గట్టు

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గట్టు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో పదవ తరగతి యాక్షన్ ప్లాన్‌పై గద్వాల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాలవారీగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేపడుతున్న యాక్షన్ ప్లాన్, తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో జిల్లా 32వ స్థానంలో నిలిచిందని, ఈ సారి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. గట్టు, కేటీదొడ్డి మండలాలు వెనుకబాటుదనపు భావనను తొలగించి, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని, అక్షరాస్యత శాతం పెంచేందుకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని అన్నారు. పరీక్షలకు ఒక నెల మాత్రమే మిగిలి ఉన్నందున, విద్యార్థులు తప్పని సరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, రోజు వారి ప్రగతిని సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రిపరేషన్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిం చాలని, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయించాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థు లను గుర్తించి 10/10 జీపీఏ లక్ష్యంగా శిక్షణ ఇచ్చి, వారిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి తెలంగాణ అవతరణ దినోత్సవం లేదా స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా యంత్రాంగం బహుమతులు అందజేస్తుందని తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్స హించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు పాఠశాలలకు సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై, పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యత, విద్య యొక్క విలువను వివరించాలని ఆదేశించారు. ఈ చివరి నెలలో ఎవరూ గైర్హాజరు కాకూడదని, చదువు మధ్యలో నిలిపివేయకూడదని తెలిపారు. గైర్హాజరయ్యే లేదా చదువు మానేసిన విద్యార్థుల జాబితానుఅందజేయాలని సూచించారు. డీసీపీఓతో ఫీల్డ్ విజిట్ నిర్వహించి, ప్రతి విద్యార్థి తరగ తులలో హాజరయ్యేలా చర్యలు తీసుకుం టామని అన్నారు. ఉపాధ్యాయుల కొరతను డీఎస్సీ, విద్యా వాలంటీర్ల ద్వారా నియమించడం జరిగిందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత, భోజనాల నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మండల విద్యాధి కారులు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ వర్క్సును పరిశీ లించి, వాటిని ప్రశంసిస్తూ విద్యార్థుల సృజనా త్మకతను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డీ.ఈ.ఓ అబ్దుల్ ఘని, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, వెంకటేశ్వర్లు, ప్రియాంక, అక్బర్ భాషా, ఎంపీడీఓ చెన్నయ్య, అన్ని మండలాల విద్యాధి కారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి..

విద్యార్థులకు మెనూ ప్రకారం.. నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. గట్టు మండ లంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసి డెన్షియల్ స్కూల్, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, రుచి ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం, వంట సా మాగ్రి, కిచెన్ షెడ్, స్టాకు గదులు,స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం,రాగి, పప్పులు, షుగర్ ,బెల్లం, ఇతర సరుకుల నాణ్యతను, వాటి కాలపరిమితిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ రోజు మెనూ ప్రకారం ఏమి తయారు చేశారో వంట సిబ్బందిని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించడంలో ఎలాంటి లోపం లేకుండా పాఠశాల యాజమాన్యం, వంట సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వంట కోసం తాజా కూర గాయలు, నాణ్యత గల సరుకులు మా త్రమే వినియోగించాలన్నారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పు డూ శుభ్రంగా ఉండేలా చూ డాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూర గాయలు లేదా ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే వాటిని స్వీకరించవద్దని స్పష్టం చేశారు.ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీ లించి విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభ రాణి,తహశీల్దార్ సలీముద్దీన్, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.





ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు.. గురువారం గద్వాల ఎల్ఐసీ బ్రాంచ్ ఉద్యోగులు మధ్యాహ్న సమయంలో నిరసన చేపట్టారు. భారతీయ జీవిత బీమా సంస్థలో క్లాస్ త్రీ ఫోర్ ఉద్యోగాల ఖాళీల భర్తీకి వెంటనే రిక్రూట్మెంట్ చేపట్టాలని, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్లతో ఎల్ఐసీ ఉద్యోగులు గంట పాటు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ ఈ నెల 11న సీఈవో పేరిట దేశంలోని అన్ని శాఖలలోనూ అన్ని కార్యాలయాలలోనూ వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన కనబడలేదన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం గద్వాల ఎల్ఐసీ ఉద్యోగులు సమ్మెలో పాల్గొని నినాదాలు చేశారు. భారతదేశంలోని ఎల్ఐసీలోని 8 జోనల్ ఆఫీసులు, 113 డివిజనల్ ఆఫీసులో ముందు, 2048 బ్రాంచ్ ఆఫీస్‌లో వన్ అవర్ వాక్ అవుట్ స్ట్రైక్ చేశారు. ఈ కార్యక్రమంలో 100శాతం క్లాస్, త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగులు పాల్గొన్నారు. తక్షణమే మేనేజ్మెంట్ క్లాస్ త్రీ , క్లాస్ ఫోరనియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు లేకపో వడంతో బైపాక్షిక చర్చలు అధికారికంగా జరగట్లేదని, వేతన సవరణ వంటి ఆర్థిక ప్రయోజనాలను ఏఐఐఈఏ నేర్పుతో, ఓర్పుతో అత్యధికంగా సాధిస్తున్న సంస్థకు సంబంధించిన విషయాలను సహాయతుకంగా చర్చించడానికి యజమాన్యం వెనుకా డుతుం దన్నారు. ఈ సంవత్సరం జనవరి 20న ఎల్ఐసీ సంస్థ అభివృద్ధి లక్ష్యంగా (ఎంఎడీ) మిలీనియం డే సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఏ ఐ ఐ ఈ ఏ యూనిట్ల చొరవ తీసుకోవడం వల్లే ఆరు లక్షల పాలసీలు పదకొండు వందల కోట్ల రూపాయల పైబడి ప్రీమియంను ఎల్ఐసీ సంస్థ సేకరించ గలిగిందన్నారు. అటు ఎల్ఐసీ సంస్థ ప్రయో జనాలు ఇటు ఉద్యోగుల బాగోగులు రెండు కండ్లుగా సమానంగా చూసే సంఘం భారతదేశంలో ఏదైనా ఉందంటే అది ఏకైక ఏఐఐఈఏ సంగం అట్టి సంఘానికి గుర్తింపు ఇవ్వాలని మేనేజ్మెంట్ను కోరారు. 1996 ఎల్ఐసి సంస్థలో నియామకం నోటిఫికేషన్ (హైదరాబాద్, సికింద్రాబాద్) ప్రకారం ఎల్ఐసీలో జాయిన్ అయిన ఉద్యోగస్తులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంఎస్ నెంబర్ 57 తక్షణమే అమలు చేసి 1995 పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని , ఇప్పటికీ అనేక దఫాలుగా యజమాన్యంను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో మేనేజ్మెంట్ నడు స్తూ వస్తుందని, మేనేజ్మెంట్ తక్షణమే ఓల్డ్ పెన్షన్ స్కీంను తీసుకురావాలన్నారు.

ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే మును ముందు ఏ ఐ ఐ ఈ ఏ ఇచ్చేటువంటి పిలుపుతో ధర్నాలు వెనకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్య దర్శి బంగి రంగారావు ప్రెసిడెంట్ సూరజ్, పద్మా వతి, రంగయ్య, చంద్రశేఖర, నర్సింగ్, రాఘు వేంద్ర, మల్లికార్జున్, సుదర్శన్, శివశంకర్, కృష్ణ చైత న్య, శైలేష్, లక్ష్మీకాంత్, ప్రవీణ్, అమరేందర్ పాల్గొన్నారు.



ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని పీజేపీ క్యాంప్‌లో లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన సంత్ సేవా లాల్ మహా రాజ్ 286 జయంతి ఉత్సవాలు కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరై సంత్ సేవాలాల్ మహారాజ్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టారు. కేటీదొడ్డి ఎస్టీ గురుకుల పాఠశాల బాలికలు బంజార సంప్రదాయ వస్త్రాలను తొడిగించి సంప్రదాయ బద్ధంగా నృత్యలను ప్రదర్శిం చారు. వాటిని ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ తిలకి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం బంజార సోదరులకు ముం దుగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజార సమాజపు ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్ అని బంజారాలకు అహింస సిద్ధాంతన్ని నేర్పిన మహా త్ముడని కొనియాడారు.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి తండాల అభివృద్ధికి, సంక్షేమ పథకాలు విధ ంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో కూడా గిరిజన విద్యార్థులు రాణి ంచాలని కోరారు.ప్రస్తుతం ప్రభుత్వంలో ముఖ్య మంత్రి సహకారంతో తండాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలో గిరిజన తండాల కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు ప్రభుత్వం తరపున స్థలాన్ని కేటాయించి త్వరలో భూమి పూజ చేసి నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గదర్శకులు నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా కృషి చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మనిషిగా జన్మించి మహనీయుని పేద ప్రజల గిరిజన తండాల ప్రజల్లో దేవుడిగా నిలిచాడని అన్నారు. సేవాలాల్ మహారాజ్ ప్రజల ముడ విశ్వాసలైన జంతు బలికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. సేవా లాల్ మహారాజ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలోని గిరిజన ప్రాంతాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న నాయుకుడి వెంట నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను, నాయకులు షుకూర్, కురుమన్న, నాగేంద్రయాదవ్, మాజీ సర్పంచ్ వీరేష్ నాయక్, నరేందర్ నాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ నాయక్, అధికారులు, గిరిజన తండాల నాయకులు కార్యకర్తలు, యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీకి..

న్యాయమైన తీర్పురావడం పట్ల హర్షం



నవతెలంగాణ - మల్దకల్

20 సంవత్సరాల సుదీర్ఘ న్యాయ విచారణలో గ్రామ పంచాయతీకి న్యాయమైన తీర్పురావడంతో గురువారం మల్దకల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఆయన మల్దకల్ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తర్వాత ర్యాలీగా వెళ్లి గాంధీ చౌక్‌లో ఆయన మాట్లాడారు. మల్దకల్ గ్రామానికి సంబంధించిన గ్రామపంచాయతీ స్థలాన్ని కొంతమంది అక్రమార్కులు దాన్ని కబ్జా చేసినా ఈ విషయంలో 20 సంవత్సరాల నుంచి 2005 నుంచి ఫిబ్రవరి 20, 2025న గ్రామ పంచాయతీకి చెందిన స్థలం గ్రామ పంచాయతీకే అని తీర్పు రావడం జరిగిందని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలోని షాపుల యజమానులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు, వార్డునెంబర్లు , మండల నాయకులు పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు..



మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని గురువారం సాయంత్రం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చ నలు నిర్వహించి అనంతరం స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , నాయకులు పాల్గొన్నారు.

మేక్ ఇన్ ఇండియాకు టెస్లా తూట్లు..!

జర్మనీ నుంచి కార్ల దిగుమతి | భారత్‌లో విక్రయాలపైనే దృష్టి




న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకొంటున్న మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి టెస్లా తూట్లు పెడుతోంది. ఆ కంపెనీ జపాన్‌లో తయారు చేసిన కార్లను రెడీమేడ్‌గా తెచ్చి భారత్‌లో విక్రయించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందని రిపోర్టులు రావడమే ఇందుకు నిదర్శనం. ప్రపంచంలోని వివిధ దేశాల్లో కార్లు తయారు చేస్తున్న టెస్లా కంపెనీ ఇప్పట్లో భారత్‌లో ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు సమాచారం. దిగుమతి చేసిన కార్లనే ఇక్కడ విక్రయించాలని భావిస్తోంది. జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని తమ అతిపెద్ద గిగా ఫ్యాక్టరీలో తయారయిన కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యోచన. భారత ప్రభుత్వ కొత్త ఈవీ పాలసీ ప్రకారం విద్యుత్ కార్ల దిగుమతికి సంబంధించి రూ.4,150 కోట్ల పెట్టుబడులకు హామీ ఇస్తే 15 శాతం సుంకం మాత్రమే విధించనుంది. దీంతో ప్రతీ ఏడాది 8,000 వాహనాలను దిగుమతి చేసుకోవడానికి వీలుంది. దేశీయంగా తయారీలో స్థానికంగా ముడిసరకు సమకూర్చుకోవాలన్న నిబంధన కూడా ఉంది. కాగా.. బెర్లిన్‌లో టెస్లా వై మోడళ్ల తయారవుతున్నాయి. వీటిని తొలుత భారత్‌కు ఎగుమతి చేయాలని యోచిస్తోంది. టెస్లా ప్లాంట్‌ను ఎలాగైన తాము దక్కించుకోవాలని గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోటాపోటీగా ఉన్నాయి.

భారత్‌లో తయారీ ప్లాంట్ నెలకొల్పాలని టెస్లాకు ఓ దశలో యోచన ఉన్నప్పటికీ.. దానికి ట్రంప్ మోకాలడ్డు వేశారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. ప్రపంచంలోని ప్రతీ దేశం తమను వాడుకోవాలని ప్రయత్నిస్తోందని ఎలన్‌మస్క్‌తో కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలోనే ట్రంప్ వ్యాఖ్యానించారు. సుంకాలతో లబ్ధి పొందాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. మస్క్ భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతున్నారని.. ఇది ఆయనకు మంచిదే కావచ్చు కానీ.. అమెరికా పరంగా చూస్తే చాలా అన్యాయమేనని ట్రంప్ అనడం గమనార్హం. ఎలన్ మస్క్ ముందే ఈ వ్యాఖ్యలు చేయడంతో టెస్లా తయారీ యూనిట్‌ను భారత్‌లో నెలకొల్పడంపై నీలినీడలు కమ్ముకున్నాయని నిపుణులు భావిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాల్లో రెండు షోరూమ్‌లు ఏర్పాటు చేసేందుకు టెస్లా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందుకోసం నియామకాల కోసం ప్రకటనలు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే.

ఇక గూగుల్ పే బాదుడు
కార్డ్ చెల్లింపులపై 1 శాతం రుసుం..

న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక గూగుల్ పే తన వినియోగదారులకు షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులతో గూగుల్ పే నుంచి చేసే చెల్లింపులపై కన్వీనియన్స్ ఫీజు వసూలు చేయడం ప్రారంభించింది. విలువను బట్టి 0.5 నుంచి 1 శాతం వరకు చార్జి వసూలు చేయనుంది. దీంతో ముఖ్యంగా కరెంట్ బిల్లులు, గ్యాస్ బుకింగ్ చెల్లింపుల వినియోగదారులపై భారం పడనుంది. ఇతర ఫిన్‌టెక్ సంస్థలు పేటీయం, ఫోన్‌పే సంస్థలు ఇప్పటికే ఈ తరహా ఫీజును వసూలు చేస్తోన్నాయి. ఇప్పటి వరకు ఉచితంగా అందించిన గూగుల్ పే కూడా ఇకపై బాదుడును షురూ చేసింది. గూగుల్‌పేలో ఇటీవల క్రెడిట్ కార్డ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించిన ఓ వినియోగదారుడిపై రుసుం వసూలు చేసినట్టు జాతీయ మీడియాలో ఓ కథనం వచ్చింది. తాను చెల్లించిన కరెంట్ బిల్‌పై రూ.15 కన్వీనియన్స్ ఫీజు రూపంలో గూగుల్ పే వసూలు చేసినట్టు ఆ వ్యక్తి తెలిపారు. కాగా ఈ చార్జీలు అందరికీ వర్తిస్తాయా లేదా అనేది గూగుల్ పే స్పష్టం చేయాల్సి ఉంది. యూపీఐ లావాదేవీలకు మాత్రం ఈ చార్జీలు వర్తించవని తెలుస్తోంది. గతేడాది నుంచే మొబైల్ రీచార్జీలపై రూ.3 వసూలు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల యూపీఐ చెల్లింపులు నమోదయ్యాయి.



హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్ తన 8వ ఎడిషన్ కోసం దరఖాస్తులు

నవతెలంగాణ : భారతదేశ సహజ ఆవాసాలు, స్వదేశీ జాతులను రక్షించేందుకు కట్టుబడిన లాభాపేక్షలేని సంస్థ హాబిటాట్స్ ట్రస్ట్, ది హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్స్ తన 8వ ఎడిషన్‌ను ప్రారంభించామని ప్రకటించింది. ఈ ఎడిషన్ ముఖ్యాంశం ది హాబిటాట్స్ ట్రస్ట్ (THT) రీసెర్చ్ గ్రాంట్‌ను పరిచయం చేస్తుండగా, ఇది పర్యావరణ పరిరక్షణ, సామాజిక మరియు సాంకేతిక అంశాలపై ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. దరఖాస్తులు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 17 వరకు పంపించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఫైనల్స్‌కు చేరుకున్న వారి వివరాలను అక్టోబర్ 2025లో ప్రకటిస్తారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు www.thehabitatstrust.orgలో దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పరిరక్షణ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చేందుకు, ఈ ఏడాది చరిత్రలో అతిపెద్ద ఫండింగ్ సైకిల్ రూ.3.5 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. దరఖాస్తు సమర్పణ తేదీలు : ఫిబ్రవరి 15 నుంచి మార్చి 17, 2025 వరకు

కై ఇండియా నుంచి కాన్ ఫేస్ రేజర్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యక్తిగత వస్త్రధారణ ఉత్పత్తులలో సంస్థ కై ఇండియా కాన్ రేజర్ ను మహిళల కోసం అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. మృదువైన, మచ్చలేని మరియు ప్రకాశవంతమైన ముఖ చర్మాన్ని సాధించడానికి నొప్పిలేకుండా అప్రయత్నంగా పరిష్కారాన్ని అందించే ఒక విప్లవాత్మక సాధనం గా కై ఇండియా కెన్ రేజర్ నిలుస్తుంది అన్నారు. అసాధారణమైన అందాల సాధనాలను రూపొందించడంలో 116 సంవత్సరాల నైపుణ్యాన్ని కలిగి ఉన్న జపాన్ ప్రఖ్యాత కై బ్రాండ్ యొక్క భారతీయ అనుబంధ సంస్థగా, కై ఇండియా వ్యక్తిగత వస్త్రధారణ ప్రమాణాలను పెంచుతూనే ఉందన్నారు. కెన్ ఫేస్ రేజర్ వాడుకలో సౌలభ్యం కోసం రూపొందించబడిందనీ, చర్మం అంతటా అప్రయత్నంగా మెరుస్తూ, మృదువుగా, ప్రకాశవంతంగా మరియు అవాంఛిత జుట్టు నుండి విముక్తి కలిగిస్తుందని చెప్పారు.

టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025ను ప్రారంభించనున్న ఫ్లిప్‌కార్ట్

నవతెలంగాణ : భారతదేశంలోని ప్రముఖ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లలో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ ఈ సంవత్సరం ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025 (టిపిఎల్ 2025) యొక్క మొదటి ఎడిషన్‌ను ఫిబ్రవరి 20వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభించనుంది. గత విజయాల ఆధారంగా, టిపిఎల్ 2025, సరసత మరియు లభ్యత పట్ల ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను కొనసాగిస్తుంది, అదే సమయంలో ప్రయాణంలో వినోదం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుంది. ఈ ఎడిషన్ అగ్రశ్రేణి టాబ్లెట్‌లపై పరిశ్రమ-ప్రముఖ డీల్‌లను అందిస్తుంది, దీని వలన వినియోగదారులు తమ బడ్జెట్‌ను పెంచకుండా వారి పరికరాలను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. "స్క్రీన్ బడా, సీన్ బడా" అనే నేపథ్యంతో, వినోదం, విద్య మరియు ఉత్పాదకత టాబ్లెట్ అమ్మకాలకు కీలకమైన డ్రైవర్లు అని టిపిఎల్ 2025 హైలైట్ చేస్తుంది, ఓటిటి మరియు స్పోర్ట్స్ స్ట్రీమింగ్ వినియోగాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పిన SMFG ఇండియా క్రెడిట్

నవతెలంగాణ : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం SMFG ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే (PVD)లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్దిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు.



లయన్స్‌గేట్ ప్లేలో తెలుగు క్రైమ్ డ్రామా 'దక్షిణ'

నవతెలంగాణ-హైదరాబాద్: న్యాయానికి కొత్త పేరు ఉంది- ఏసీపీ దక్షిణ! లయన్స్‌గేట్ ప్లే తన అత్యంత ఉత్కంఠభరితమైన సౌత్ డిజిటల్ క్రైమ్ యాక్షన్ చిత్రం 'దక్షిణ'ను ఫిబ్రవరి 21న విడుదల చేస్తోంది. కఠినంగా వ్యవహరించే ఏసీపీ దక్షిణగా సాయి ధన్షిక (కబాలి ఫేమ్) నటించింది. వైజాగ్‌ను భయపెడుతున్న క్రూరమైన సీరియల్ కిల్లర్‌ను విశ్రాంతి తీసుకోకుండా వెంబడించడం, దర్యాప్తులో నేరస్థుడిని మాత్రమే కాకుండా ఆమె స్వంత ప్రవృత్తులు మరియు నమ్మకాలకు అతీతంగా ఎలా వ్యవహరిస్తుందో ఈ చిత్రం చూపిస్తుంది. కల్ట్ కాన్సెప్ట్ బ్యానర్‌పై ఓషో తులసి రామ్ దర్శకత్వం వహించి, అశోక్ షిండే నిర్మించిన ఈ దక్షిణ సినిమా, హై-స్టేక్ యాక్షన్ మరియు ఎమోషనల్ డెప్త్‌ను మిళితం చేసి, ప్రేక్షకులను వారి సీట్ల అంచున ఉంచేలా చేస్తుందనడంలో సందేహం లేదు.

'లవ్డ్ బై డివోటీస్'ను ప్రారంభించిన మేక్ మైట్రిప్

నవతెలంగాణ-హైదరాబాద్: భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రయాణం ఎంతో అభివృద్ధిని చూసింది, యాత్రా గమ్యస్థానాలు ఇప్పుడు మేక్ మైట్రిప్ వారి మొత్తం గదుల రాత్రి బుక్కింగ్స్ Q3 ఆర్థిక సంవత్సరం 25లో 10% భాగస్వామం కలిగి ఉన్నాయి. ప్లాట్ ఫాంలో ఆధ్యాత్మికమైన గమ్యస్థానాల కోసం శోధనలు 2022తో పోల్చినప్పుడు 2024లో 46% పెరిగాయి, ఇది విశ్రాంత ప్రయాణాని కంటే విలక్షణంగా ఉండే ఎంతో అర్థవంతమైన మరియు ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన ప్రయాణాల కోసం ప్రయాణికులలో పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. విశ్వాసం మరియు సంప్రదాయం అనుసరించే ఈ యాత్రికులలో తరచుగా కుటుంబంలోని వృద్ధ కుటుంబ సభ్యులు అధిక శాతంగా గల కుటుంబాలుగా ఉంటున్నాయి. తమ అవసరాలకు తగిన విధంగా సదుపాయాలతో ఉన్న సరైన బసను కనుగొనడం వారికి ప్రాధాన్యతగా మారింది. బసను గుర్తించడం సులభతరం చేయడానికి, మేక్ మై ట్రిప్ 'లవ్డ్ బై డివోటీస్' ను పరిచయం చేసింది, దీనిలో 26 ప్రముఖ ఆధ్యాత్మిక గమ్యస్థానాలలో 450o హోటల్స్ మరియు హోమ్ స్టేస్ యొక్క కలక్షన్ ఉంది. ఆధ్యాత్మిక ప్రయాణాల ప్రణాళిక ఊహలను తొలగించి ప్రయాణికులు సౌకర్యం, సౌకర్యం మరియు పొందడానికి తమ నిర్దిష్టమైన అవసరాలను కేటాయించే బసలను కనుగొనేలా ఇది హామీ ఇస్తుంది.

హైదరాబాద్ PW విద్యాపీఠ్‌లో ఆనంద రామన్‌తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు

నవతెలంగాణ-హైదరాబాద్: హైదరాబాద్‌లోని PW విద్యాపీఠ్‌లో తన విద్యా వనరులను బలోపేతం చేసుకునే లక్ష్యంతో విద్యా వేదిక ఫిజిక్స్‌వాలా (PW), ఆనంద రామన్‌తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకుంది. ఆనంద రామన్ (మాజీ-FIITJEE డైరెక్టర్) విద్యార్థులకు రసాయన శాస్త్రాన్ని బోధించడంలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక వేడుక కార్యక్రమంలో ప్రకటించబడిన ఈ విస్తరణ, PW యొక్క ఎదుగుదల మరియు విద్యావిషయక వ్యూహానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం, ఇప్పటికే నగరంలో మాదాపూర్, హబ్సిగూడ మరియు కూకట్‌పల్లిలో PW యొక్క విద్యాపీఠ్ కేంద్రాలు నెలకొల్పబడి ఉన్నాయి.

4,625 కుటుంబాల సర్వే పూర్తి
ఈ నెల 28 వరకు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో దఫా కుల గణనలో గురువారం వరకు 4,625 కుటుంబాల సర్వే పూర్తయిందని అధికారులు ప్రకటించారు. టోల్ ఫ్రీ నెంబర్ 040-2111111 ద్వారా 6,415, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో 4,227, వెబ్ సైట్ ద్వారా 398 కుటుంబాలు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 2,254 గృహాల ఎన్యుమరేషన్, 1,091 కుటుంబాల డేటా ఎంట్రీ పూర్తయిందని తెలిపింది. గతేడాది నవంబర్ 6ననుంచి డిసెంబర్ 25 వరకు నిర్వహించిన కులగణన గణంకాలపై పలు అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఈ నెల16నుంచి 28 వరకు రీసర్వే నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. రెండో దఫా కులగణనకు ఇంకా ఎనిమిది రోజులు సమయం మిగిలి ఉంది.

ఇసుక తవ్వకాలు పెంచండి
భూగర్భ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలను పెంచి ప్రజల అవసరాలకు తగినంత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భూగర్భ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ ఎమ్‌డీతో కలిసి ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్లను తనిఖీ చేశారు. మహదేవ్‌పూర్ మండలంలోని బొమ్మాపూర్, అన్నారం, పలుగుల, ఏలేశ్వరం, మద్దులపల్లి రీచ్‌లను సందర్శించి ఇసుక కాంట్రాక్టర్లు, స్థానిక గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఎక్కువ పరిమాణంలో ఇసుక తవ్వకాలు జరిపి, ప్రజల అవసరాలకు సరఫరాను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన జయశంకర్ భూపాలపల్లితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి రెట్టింపు ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా అనుక్షణం పర్యవేక్షించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

గిరిజన జాతిని చైతన్యపర్చిన మహనీయుడు
సంత్‌సేవాలాల్ మహారాజ్

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి
సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన జాతిని చైతన్యపరిచేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ బండారి హోమంలో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ కూడా హాజరయ్యారు. గిరిజన కళాకారుల ఆటపాటలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'బంజారా ధార్మిక వ్యాప్తి మహాసంఘ్' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోగ్ భండారో హోమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలోనూ, విదేశీయుల దండయాత్రల నుంచి దేశాన్ని కాపాడటంలోనూ ఆదివాసీ గిరిజనుల పాత్ర కీలకమని చెప్పారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. ప్రకృతిని కాపాడేందుకు ఆదర్శవంత జీవితాన్ని అందించింది ఆదివాసులేనన్నారు. విదేశీ రాజుల దురాక్రమణలతో బంజారాలు చెల్లాచెదురై, వ్యసనాలకు గురైన సమయంలో సేవాలాల్ వారి కోసం పనిచేశారని కొనియాడారు. బంజారాల సాధికారత అవసరాన్ని, చదువు గొప్పతనాన్ని, ఐకమత్యంగా ఉండాల్సిన ఆవశ్యకతను బోధించిన విషయాన్ని గుర్తుచేశారు. ధర్మ బద్ధంగా నడుచుకోవడం, ఆధ్యాత్మిక జీవనశైలిని అనుసరించడం, ప్రకృతిని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని సేవాలాల్ మహారాజ్ ఆచరించి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తున్నదని చెప్పారు. మహారాష్ట్రలోని నాగపూర్, ముంబైలలో సేవాలాల్ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. బంజారా బాషకు గుర్తింపు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ఐకమత్యంతో ముందుకెళ్తూ.. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతోపాటుగా మతమార్పిడులకు బాధితులు కాకుండా చైతన్యవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఏసీబీకి చిక్కిన ఎస్సీ కార్పొరేషన్ మేనేజర్
రూ.1 లక్ష నగదు స్వాధీనం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

భారీ మొత్తంలో లంచం తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ మేనేజర్ బి. ఆనంద్‌కుమార్ గురువారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీజీపీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పై కార్పొరేషన్‌కు చెందిన పనులను పూర్తి చేసిన ఒక కాంట్రాక్టర్‌కు రూ.33 లక్షల బిల్లులను మంజూరు చేయటానికి గానూ మేనేజర్ ఆనంద్‌కుమార్ రూ.1.32 లక్షలను డిమాండ్ చేశారు. అయితే, ఇందులో రూ.1 లక్ష తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు కాపుకాసి ఆనంద్‌కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1 లక్ష లంచం సొమ్మును స్వాధీనపర్చుకొని, నిందితుడిని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.



అదానీ కంపెనీ పనులు తక్షణమే నిలిపివేయండి

పర్యావరణ అనుమతులు లేవు..నిర్మాణం అక్రమం
మీర్జాపూర్ థర్మల్ పవర్ ప్లాంటుపై ఎన్జీటీలో పిటిషన్
నిర్మాణ పనులపై ట్రిబ్యునల్ అసంతృప్తి
ఆరోపణలపై యూపీ సర్కారు స్పందనను కోరిన బెంచ్

న్యూఢిల్లీ : యూపీలో అదానీ కంపెనీకి షాక్ తగిలింది. మీర్జాపూర్ జిల్లాలో నిర్మిస్తున్న వివాదాస్పద థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద జరుగుతున్న పనులను తక్షణమే నిలిపివేయాలంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ)లో ఒక పిటిషన్ దాఖలైంది. 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని అదానీ కంపెనీ ఇక్కడ చేపడుతున్నది. మీర్జాపూర్ థర్మల్ ఎనర్జీ (యూపీ) ప్రయివేటు లిమిటెడ్ అనేది అదానీ గ్రూపునకు అనుబంధంగా ఉంటుంది. తప్పనిసరైన పర్యావరణ అనుమతులు లేకుండానే ఇది సరిహద్దు గోడను నిర్మించిందనీ, భూమిని చదును చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నది.

ఈ పిటిషన్‌పై జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, జ్యుడిషియల్ సభ్యులు సుధీర్ అగర్వాల్, ఎక్స్‌పర్ట్ మెంబర్ సెంథిల్ వెల్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల ప్రిన్సిపల్ బెంచ్ విచారణ జరిపింది. అదానీ కంపెనీ చేపడుతున్న నిర్మాణంపై బెంచ్ అసంతృప్తిని వ్యక్తం చేసింది. నిర్మాణాన్ని ప్రారంభించటానికి పర్యావరణ అనుమతులున్నాయా అని అదానీ గ్రూపును శ్రీవాస్తవ ప్రశ్నించారు. అయితే, కంపెనీ తరఫున హాజరైన న్యాయవాది పర్యావరణ అనుమతులు లేవని సమాధానమిచ్చారు. సరైన అనుమతులు లేనపుడు ఈ పనులను ఎలా కొనసాగిస్తారని శ్రీవాస్తవ ప్రశ్నించారు.

ఈ పిటిషన్‌ను పర్యావరణవేత్త దేబాదిత్యో సిన్హా దాఖలు చేశారు. ఆయన తరఫున పరూల్ గుప్తా ఎన్జీటీ ముందు వాదనలు వినిపించారు. ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాన్ని ఆపాలనీ, ఈ నిర్మాణం కారణంగా అక్కడి సైట్, వైల్డ్‌లైఫ్ డ్యామేజ్ అవుతున్నదని పరూల్ గుప్తా ఎన్జీటీని కోరారు. అదానీ గ్రూపు చేపడుతున్న నిర్మాణం అక్రమమని ఆరోపించారు. వృక్షసంపదను, అటవిని నిర్మూలిస్తున్నారని వివరించారు.అయితే, అఫిడవిట్ దాఖలు చేయాలని మీర్జాపూర్ థర్మల్ ఎనర్జీకి ఎన్జీటీ ఇప్పటికే చివరి అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ.. అదానీ గ్రూపు అఫిడవిట్‌ను దాఖలు చేయకపోవటం గమనార్హం. కాగా, ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఎన్జీటీ ఆదేశించింది. ఈ కేసులో యూపీ కాలుష్య నియంత్రణ బోర్డు (యూపీపీసీబీ) భాగం కానందున.. అది సమర్పించిన నివేదికను ట్రిబ్యునల్ తిరస్కరించింది.

ఏపీలో గంట గంటకూ మోత

విద్యుత్ చార్జీల బాదుడు
చిరువ్యాపారులకూ టైమ్ అఫ్ డే విధానం అమలు
గృహవినియోగదారులకు మాత్రమే మినహాయింపు : ఎపిఇఆర్‌సి అనుమతి

అమరావతి : విద్యుత్ సంస్కరణల అమలులో మరో కీలక అడుగు పడింది. ఛార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులు ఖాళీ చేసే మరో విన్యాసానికి రాష్ట్ర సర్కారు తెరతీసింది. అదే వినియోగదారుల 'పీక్ అవర్' అవసరాలపై ఛార్జీల కత్తి పెట్టడం! తప్పనిసరిగా విద్యుత్‌ను వినియోగించాల్సిన సమయాల్లో ఛార్జీల మోత మోగించడం! డిమాండ్‌ను బట్టి ఛార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతి ఇచ్చింది. దీంతో ఇప్పటివరకు హెచ్‌టి వినియోగదారులకు మాత్రమే పరిమితమైన ఈ 'టైమ్ ఆఫ్ డే ' విధానం ఇక నుంచి చిరువ్యాపారులకు కూడా అమలు కానుంది. గృహ వినియోగదారులను మాత్రం ప్రస్తుతానికి ఈ విధానం నుంచి మినహాయించారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను, రాయితీలను ఇస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనల్లోనూ విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు రుణాలతో పాటు పలు ఇతర రాయితీలనూ ప్రకటించింది. మరోవైపు విద్యుత్ సంస్కరణలకు తానే ఆద్యుడినని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పుకుంటున్న సంగతి తెలిసిందే. సంస్కరణల బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరుగులు తీస్తున్న నేపథ్యంలో ఈ 'టైమ్ ఆఫ్ డే' లేదా 'పీక్ అవర్' ఛార్జీల మోత విధానం గృహ వినియోగదారుల తలుపు తట్టడానికి ఎక్కువ సమయం పట్టదన్న అభిప్రాయం వినపడుతోంది.

ఏప్రిల్ ఒకటి నుండి అమలు

టైమ్ ఆఫ్‌డే విధానం ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానుంది. ఈ మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరం పీక్ అవర్ వినియోగంలో ఒక విధంగా, ఆఫ్ పీక్ అవర్‌లో మరోవిధంగా ఛార్జీలు వసూలు చేసుకోవడానికి వార్షిక ఆదాయ నివేదిక (ఎఆర్ఆర్) లో విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన ఈ విధానానికి ఎపిఇఆర్‌సి అనుమతి ఇచ్చింది. దీనిప్రకారం స్వల్ప లోడ్(ఎల్‌టి) పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులకు కూడా ఈ పద్ధతిలో నూతన ఛార్జీలు అమలులోకి రానున్నాయి. దీని ప్రకారం ఉదయం ఆరు నుంచి 10 గంటల వరకు, సాయంత్రం ఆరు నుంచి పది గంటల వరకు పీక్ అవర్‌గా ఉంటుంది. ఉదయం పది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు, రాత్రి 12 నుంచి ఉదయం ఆరు గంటల వరకు ఆఫ్‌పీక్ అవర్‌గా ఉంటుంది. మధ్యాహ్నం మూడు నుంచి ఆరు గంటల వరకు, రాత్రి పది నుంచి 12 గంటల వరకు సాధారణ అవర్‌గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఎల్‌టి వినియోగదారుల నుంచి 50 యూనిట్లలోపు వినియోగించే వారికి యూనిట్‌కు రూ.5.40లు, 51-100 యూనిట్లలోపు రూ.7.65, 101-300లోపు రూ.9.05, 301-500 మధ్య యూనిట్‌కు రూ.9.60, ఆపైన వినియోగించే వారికి రూ.10.15ల చొప్పున డిస్కంలు వసూలు చేస్తున్నాయి.

'స్మార్ట్' తప్పనిసరి...!

'వినియోగదారులు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించారని తెలుసుకోవాలంటే స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు తప్పనిసరి కానున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు ఈ ప్రిపెయిడ్ మీటర్లు అమర్చే కాంట్రాక్ట్‌ను అదానీ కంపెనీ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆ సంస్థ రాష్ట్రంలో 59,21,344 మీటర్లను వినియోగదారులకు బిగించనుంది. ఇప్పటికే అధిక విద్యుత్ వినియోగించే పరిశ్రమలతో పాటు చిన్న వ్యాపారస్తులకు కూడా ప్రిపెయిడ్ మీటర్లను డిస్కంలు బిగిస్తోన్నాయి. అదానీ మీటర్ల కోసమే టైం ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని విద్యుత్ సంస్థలు అమలు చేస్తున్నాయని విద్యుత్ నిపుణులు పేర్కొంటున్నారు. టిఒడి విధానం వల్ల వినియోగదారులపై అధిక భారాలు పడతాయని, ఈ విధానాన్ని అనుమతించొద్దని ఇఆర్‌సి నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎంతో పాటు ప్రజాసంఘాలు, పరిశ్రమలు కూడా డిమాండ్ చేశాయి. 2025 ఏప్రిల్, మే, సెప్టెంబర్, అక్టోబర్, 2026 ఫిబ్రవరి మార్చి నెలలను హైగ్రిడ్ డిమాండ్‌గా పేర్కొంది. 2025 జూన్ నుంచి ఆగస్టు వరకు, నవంబర్ నుంచి జనవరి వరకు లోగ్రిడ్ డిమాండ్‌గా విభజించింది.

చార్జీల్లో ఎలాంటి మార్పులేదు : ఇఆర్‌సి చైర్మన్ ఠాగూర్ రామ్‌సింగ్



విద్యుత్ ఛార్జీలు పెంచబోవడం లేదని, గతంలో ఉన్న ఛార్జీలో ఎలాంటి మార్పు లేదని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్(ఎపిఇఆర్‌సి) ఇన్‌చార్జి చైర్మన్ ఠాగూర్ రామ్ సింగ్ తెలిపారు. తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన టారిఫ్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ మాట్లాడుతూ.. మూడు డిస్కములు (ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్, ఇపిడిసిఎల్) ఏఆర్ఆర్ (మొత్తం రాబడి అవసరాలు) 58,868.52 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు ఇచ్చారని, (ఇందులో ఎస్‌పిడిసిఎల్ 22,830.44, సిపిడిసిఎల్ 12999.74, ఇపిడిసిఎల్ 23,038.34 కోట్లు). ఎపిఇఆర్‌సి 57,54.17 కోట్ల రూపాయలకు ఆమోదించిందని, రూ.1324.35 కోట్లు తిరస్కరించిందన్నారు. డిస్కంల ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాశంగా ఉన్న 12,632.40 కోట్ల రూపాయలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జెన్కోల ద్వారా దిగుమతి చేసుకున్న బొగ్గులు సేకరించేందుకు ఆర్ఎస్ఆర్ (రైల్ సి రైల్) మోడ్ ద్వారా బొగ్గును రవాణా చేసేందుకు అనుమతించామన్నారు. కొత్త ఇంటి నిర్మాణం చేసుకునే వినియోగదారులకు డొమెస్టిక్ టారిఫ్ అమలు చేస్తామన్నారు. డెవలప్‌మెంట్ ఛార్జీలో 50 శాతం మాత్రమే చెల్లించి గృహ వినియోగదారులు అదనపు లోడు తీసుకునే క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. మార్చి ఒకటి నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇది అమల్లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు వెంకటరమణారెడ్డి, డిస్కంల సిఎండిలు ఐ పృథ్వీతేజ్, ఎకెవి భాస్కర్, కె సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సామర్థ్యాన్ని పెంచే డ్యూటీ మీట్‌లు : రాష్ట్ర డీజీపీ జితేందర్

పతకాలు సాధించిన రాష్ట్ర పోలీసులకు అభినందన

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పోలీసులలో నిమిడీకృతమైన సామర్థ్యాన్ని డ్యూటీ మీట్‌లు రాటుదేలుస్తాయని రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. జార్ఖండ్‌లో ఇటీవల జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన రాష్ట్ర పోలీసు బృందాన్ని గురువారం డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ డ్యూటీమీట్‌లో రాష్ట్ర పోలీసులు ఆరు బంగారు పతకాలను, నాలుగు వెండి పతకాలను, ఎనిమిది కాంస్య పతకాలను సాధించారని ఆయన అభినందించారు. పోలీసులు సాధారణంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో తలమునకలై ఉంటారనీ, ఈ నేపథ్యంలోనే తమలోని శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవటానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోలీసు డ్యూటీ మీట్‌లు గీటురాయిగా నిలుస్తాయని జితేందర్ వివరించారు. ఫోరెన్సిక్ సైన్స్, యాంటీ సబొటేజ్ చెక్, బాంబు సెర్చింగ్ స్క్వాడ్ విభాగాలలో రాష్ట్ర పోలీసులకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ లభించినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించి, సత్కరించారు. జార్ఖండ్‌లో జరిగిన ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్‌కు రాష్ట్రం తరఫున సీఐడీ డీజీపీ షికా గోయెల్, రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ డీఐజీ రమేశ్‌లు నోడల్ అధికారులుగా వ్యవహరించారు.